www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు


జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -292 బుధవారం 28 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## సీపీఎస్ఈ ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపుపై మార్గదర్శకాలు

గ్రాట్యుటీ గందరగోళానికి తెర..

రూ. 20 లక్షల పరిమితిపై కేంద్రం కొత్త మార్గదర్శకాలు

రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితిపై నెలకొన్న గందరగోళానికి తెర

2018 మార్చి 29 నుంచి ఈ పరిమితి అన్ని సంస్థలకు తప్పనిసరి

-న్యూఢిల్లీ జనవరి 27,:

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల (సీపీఎస్ఈ) ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన, ఏకీకృత మార్గదర్శకాలను జారీ చేసింది. గ్రాట్యుటీ అర్హత, చెల్లింపు కాలపరిమితులు, రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితి ఎప్పటి నుంచి వర్తిస్తుందనే మిగతా 2లో...

## పుర పోరుకు
# మోగిన నగారా

## ఫిబ్రవరి 11న ఒకే విడతలో ఎన్నికలు

116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లు, 2,996 వార్డులు

ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్

ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు

నేటి నుంచి 30 వరకు నామినేషన్ల స్వీకరణ

16న మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక

తక్షణమే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు

: షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని




హైదరాబాద్ద్,జనవరి27ప్రజావినికిడి

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షెడ్యూల్ విడుదల చేశారు. అనంతరం ఎన్నికల ప్రక్రియను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాల్టీల్లోని 2,996 వార్డుల్లో ఒకే విడతలో ఫిబ్రవరి 11న ఎన్నికలు నిర్వహించబోతున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్,మిగతా 2లో...



## మదర్ ఆఫ్ ఆల్ డీల్స్

### ఢిల్లీలో చారిత్రక ఘట్టం..



- భారత్, యూరప్ సమాఖ్య మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారు
- 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించిన ఈయూ కమిషన్ అధ్యక్షురాలు
- 18 ఏళ్ల సుదీర్ఘ చర్చల తర్వాత తుది రూపం
- భారత్ నుంచి 97 శాతం ఎగుమతులపై సుంకాల రద్దు
- వచ్చే ఏడాది నుంచి ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశం

-న్యూఢిల్లీ,జనవరి27ప్రజావినికిడి

భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) ఖరారైంది. 18 ఏళ్ల సుదీర్ఘ చర్చల తర్వాత కుదిరిన ఈ ఒప్పందాన్ని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించారు. ఈరోజు న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా, కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టాలతో జరిగిన 16వ శిఖరాగ్ర సమావేశంలో ఈ ఒప్పందాన్ని అధికారికంగా ఖరారు చేశారు. ఈ ఒప్పందం ద్వారా భారత్ నుంచి జరిగే 97 శాతం ఎగుమతులపై సుంకాలు రద్దు కానున్నాయి. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, రత్నాలు, లెదర్ వంటి రంగాలకు ఇది భారీ ఊతాన్ని ఇవ్వనుంది. అదే సమయంలో యూరప్ కార్లు,మిగతా 2లో...



## ఏపీకి రానున్న రాహుల్ గాంధీ...

షర్మిల ఆహ్వానానికి గ్రీన్ సిగ్నల్

ఉపాధి హామీ పరిరక్షణ ఉద్యమంలో పాల్గొనాలని రాహుల్‌కు ఆహ్వానం

వైఎస్సార్ పథకాన్ని ప్రారంభించిన బండ్లపల్లి నుంచే ఉద్యమం ప్రారంభం

ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న ఉద్యమంలో పాల్గొనాలని ఆమె చేసిన ఆహ్వానానికి రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించారు. ఏపీ పర్యటనకు వస్తానని, పార్టీ పోరాటంలో భాగస్వామ్యం అవుతానని ఆయన హామీ ఇచ్చినట్టు షర్మిల తెలిపారు. మిగతా 2లో...

## ఐదు గంటల పాటు జోగినపల్లి
# సంతోష్ రావు విచారణ

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎంపీని ప్రశ్నించిన సిట్

మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రశ్నించిన సిట్

ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రభాకర్ రావు నియామకం నిర్ణయం ఎవరిదని ప్రశ్నించిన సిట్

హైదరాబాద్,జనవరి27ప్రజావినికిడి

బీఆర్ఎస్ నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సుదీర్ఘంగా విచారించింది. సిట్ విచారణ కొద్దిసేపటి కిందట ముగిసింది. సాయంత్రం మూడు గంటలకు ప్రారంభమైన విచారణ ఐదు గంటల పాటు కొనసాగింది. సిట్ అధికారుల్లు,మిగతా 2లో...



# నేటినుంచే మేడారం జాతర

మొదలైన జాతర సందడి

పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం

భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం

ములుగ్డ్,,జనవరి27ప్రజావినికిడి

రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు..మళల్ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా..,మిగతా 2లో...



## నేటి నుంచి పార్లమెంట్
# బడ్జెట్ సమావేశాలు

ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం

సభ సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి



-న్యూఢిల్లీ,జనవరి27ప్రజావినికిడి

నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు(2026-27) ప్రారంభం కానున్నాయి. రెండు విడతల్లో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు మొదటి దశ సమావేశాలు, మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. కాగా తొలిరోజు (బుధవారం) ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసే ప్రసంగంతో బడ్జెట్ సెషన్ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 1న ఉదయం 11 గంటలకు లోక్‌సభలోనేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. కాగా, పార్లమెంట్ చరిత్రలోనే తొలిసారి ఆదివారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. మిగతా 2లో...

## బ్యాంక్ ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన బ్యాంకు కార్యకలాపాలు

వేతన సవరణ, ఐదురోజుల పనిదినాలు




న్యూఢిల్లీ,జనవరి27ప్రజావినికిడి

ఐదురోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగులు మంఘలవారందేశవ్యాప్తంగా సమ్మెకు దిగారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వంటి ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ సమ్మె చేపట్టారు. దీంతో బ్యాంకులు మంగళవారం మూతపడ్డాయి. . చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ ముఖ్యమైన డిమాండ్లు నెరవేర్చాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఈ సమ్మెకు దిగాయి. బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లలో ప్రధానంగా.. వారానికి ఐదు రోజుల పని దినాలు,మిగతా 2లో...

## సింగరేణి బొగ్గు స్కామ్‌పై దర్యాప్తు జరిపించండి

గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం



హైదరాబాద్డ్,జనవరి27ప్రజావినికిడిసింగరేణిలో బొగ్గు స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్ట నేతలు లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఆర్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చాం. ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచ్లి,మిగతా 2లో...

# మదర్ ఆఫ్ ఆల్ డీల్స్

(మొదటి పేజీ తరువాయి)

యంత్ర పరికరాలకు భారత మార్కెట్‌లోకి ప్రవేశం సులభతరం అవుతుంది. "ఈరోజు యూరప్, భారత్ చరిత్ర సృష్టిస్తున్నాయి. మేం 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'ను ముగించాం. ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూర్చేలా 200 కోట్ల మంది ప్రజలతో స్వేచ్ఛా వాణిజ్య క్షేత్రాన్ని సృష్టించాం" అని ఉర్సులా 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఈ ఒప్పందం రెండు ప్రపంచ దిగ్గజాల మధ్య భాగస్వామ్యానికి చక్కటి ఉదాహరణ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వాణిజ్యంతో పాటు రక్షణ, భద్రత, వాతావరణ మార్పులు, కీలక సాంకేతికతలు వంటి అంశాలపై కూడా ఇరుపక్షాలు దృష్టి సారించాయి. అమెరికా, చైనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, ఇతర ప్రాంతాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని చూస్తున్న ఐరోపాకు ఈ ఒప్పందం వ్యూహాత్మకంగా చాలా కీలకం. ఈ ఒప్పందం వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

# ఏపీకి రానున్న రాహుల్ గాంధీ...

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం ఢిల్లీలోని 10 జనపథ్‌లో ఉన్న రాహుల్ గాంధీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ ఉద్యమంలో పాల్గొనాల్సిందిగా షర్మిల రాహుల్‌ను కోరారు. ఇందుకు రాహుల్ అంగీకరించారని, త్వరలోనే ఏపీకి వస్తానని మాట ఇచ్చారని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వచ్చే నెల 2వ తేదీతో ఉపాధి హామీ పథకం ప్రారంభమై 20 ఏళ్లు పూర్తికానుంది. ఈ నేపథ్యంలో, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామం నుంచే ఈ ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్టు షర్మిల వివరించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆమె వెల్లడించారు.

# బ్యాంక్ ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన బ్యాంకు కార్యకలాపాలు

(మొదటి పేజీ తరువాయి)

వేతనాల పెంపు, పెన్షన్ సంస్కరణలు, 12వ ద్వైపాక్షిక వేతన ఒప్పందం పూర్తిగా అమలు కావాలన్నవి ఉన్నాయి. అంతేకాదు, ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణకు నిరసన, ఆటోమేషన్, ఔట్‌సోర్సింగ్ వల్ల ఉద్యోగాలపై వస్తున్న ముప్పు, పని ఒత్తిడి తగ్గించాలని, మెరుగైన వర్కింగ్ కండిషన్స్ ఉండాలని, సిబ్బంది కొరత తీర్చాలని, పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ లేదా మెరుగైన పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలని బ్యాంకు ఉద్యోగులు కోరుతున్నారు. ఈ డిమాండ్లపై జరిపిన చర్చలు ఫలించకపోవడంతో ఒక రోజు దేశవ్యాప్త సమ్మెకు దిగారు. సమ్మె కారణంగా దేశంలోని దాదాపు అన్ని పబ్లిక్ సెక్టర్ బ్యాంకుల శాఖలు మూసివేశారు. దీంతో బ్యాంకు ఖాతా దార్లకు పరిమిత సేవలు మాత్రమే ఇవాళ అందుబాటులో ఉన్నాయి.

ఫలితంగా దేశ వ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వ్యాపారులు, పెన్షనర్లు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు

# సింగరేణి బొగ్గు స్కామ్‌పై దర్యాప్తు జరిపించండి



కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది. కుంభకోణాన్ని బట్టబయలు చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరిట ఒక్కొక్కరిని పిలుస్తున్నారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావిస్తున్నారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారు. స్కామ్‌ల విషయంలో పాలకుల నుంచి స్పష్టమైన జవాబు లేదు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు పాతరేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారు. నిబంధన పెట్టిన 9 నెలల్లో ఎందరు కాంట్రాక్టర్లు సందర్శించారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. రింగ్ మాస్టర్ సృజన్‌రెడ్డి.. సీఎం బావమరిదేనా? కాదా? స్పష్టత ఇవ్వాలి. కాంట్రాక్టర్లను రింగ్ చేసి ప్రజాధనం దోపిడీకి యత్నిస్తున్నారు. ప్రభుత్వం రూ.వేల కోట్లు కొల్లగొడుతోందని సింగరేణి కార్మికులు గుర్తించాలి. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గర్నవర్‌ను కోరాం' అని కేటీఆర్ తెలిపారు.

# ఐదు గంటల పాటు జోగినపల్లి సంతోష్ రావు విచారణ

సంతోష్ రావు వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రభాకర్ రావు నియామకం నిర్ణయం ఎవరిదని ప్రశ్నించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి ఆధారాలను ముందుంచి సిట్ ఆయనను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

ప్రభాకర్ రావుకు ఇంటెలిజెన్స్ చీఫ్, ఎస్ఐబీ చీఫ్ బాధ్యతలు అప్పగించడంలో నిర్ణయం, ఆదేశాలు ఎవరు ఇచ్చారనే అంశంపై సంతోష్ రావును సిట్ ప్రశ్నించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఇదివరకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావును విచారించిన విషయం విదితమే.

# జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టు సంఘాలు



**హైదరాబాద్,,జనవరి27ప్రజావినికిడి** రాష్ట్రంలో పాత్రికేయుల సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవాన్ని కాపాడేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల అక్రిడిటేషన్ అంశంపై అన్ని పాత్రికేయ సంఘాల సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని గతంలో విడుదల చేసిన జీవోలో మార్పులు చేర్పులు చేసి కొత్త జీవోను జారీ చేశామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మంత్రిగారి కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోకుండా అందరికి న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.

# పుర పోరుకు మోగిన నగారా

(మొదటి పేజీ తరువాయి)

13న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నామని వివరించారు. నేటి నుంచి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3న తుది అభ్యర్థుల జాబితా విడుదల కానుంది. పోలింగ్‌లో ఏవైనా అవాంతరాలు జరిగితే 12న రీ పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 14న మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక కోసం సంబంధిత కలెక్టర్ నియమించిన అధికారి ప్రత్యేక సమావేశం కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తారని వివరించారు. ఫిబ్రవరి 16న ప్రమాణ స్వీకారం అనంతరం ఎన్నిక నిర్వహిస్తారనీ, ఏదైనా కారణం చేత ఎన్నిక వీలు కాకుంటే మరుసటి రోజు ఫిబ్రవరి 17న నిర్వహిస్తామని చెప్పారు.ఎన్నికలు జరుగుతున్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో 8,203 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్టు ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని వివరించారు. ఇందులో 25.62 మంది పురుష ఓటర్లు, 26.80 మంది మహిళా ఓటర్లు, 640 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. బ్యాలెట్ పేపర్ విధానంలో జరుగుతున్న ఎన్నికల నిర్వహణకు 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే 136 లెక్కింపు కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. పోలింగ్ నిర్వహణకు 742 మంది జోనల్ అధికారులు, 279 ఎఫ్ఎస్టీ, 381 ఎస్ఎస్టీ టీంలను ఏర్పాటు చేశామని తెలిపారు. 1,379 మంది రిటర్నింగ్ అధికారులు, 1,547 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, 9,560 మంది పోలింగ్ ఆఫీసర్స్, 31,428 మంది అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు మొత్తం 45,316 మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహిం చేందుకు ఓటర్లు, పోటీచేసే అభ్యర్థులు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్లందరూ పోలింగ్‌లో స్వచ్ఛందంగా పాల్గొనాలని రాణి కుముదిని పిలుపు నిచ్చారు.

**ఎన్నికలు జరగని మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్లు ఇవే..**

కాల పరిమితి ముగియని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలకు ఎన్నికలు నిర్వహించడం లేదని పురపాలక శాఖ శాఖ డైరెక్టర్ టీకే. శ్రీదేవి తెలిపారు. జీహెచ్ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు కొత్తూరు, జడ్చర్ల, అచ్చంపేట, సిద్దిపేట, నకిరేకల్ మున్సిపాల్టీలకు ఎన్నికలు జరగడం లేదన్నారు. ఆయా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో ఎన్నికలు జరుగుతున్నవాటితో పాటు రిజర్వేషన్లు ఖరారు చేసినట్టు తెలిపారు. అయితే వాటిలో వార్డులు, డివిజన్ల రిజర్వేషన్లను ఖరారు చేయలేదని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 50 శాతానికి మించకుండా నిబంధనల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేసినట్టు శ్రీదేవి తెలిపారు.

**రూ.50 వేల వరకు నగదుకు అనుమతి**

**లా అండ్ ఆర్డర్ డీజీ మహేశ్‌భగవత్**

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున రూ.50 వేల వరకు మాత్రమే నగదు అనుమతి ఉందని లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ మహేశ్ భగవత్ తెలిపారు. అంతకంటే ఎక్కువ ఉంటే అందుకు సంబంధించిన పూర్తి వివరాలు తమ వద్ద ఉంచుకోవాలని కోరారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు 25 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. సెన్సిటివ్, క్రిటికల్, కమ్యూనల్ సెన్సిటీవ్, సాధారణ పోలింగ్ స్టేషన్లను గుర్తించి నాలుగు విభాగాలుగా విభజించామన్నారు.

## ఇదీ షెడ్యూల్

జనవరి 28 నుంచి 30వరకు నామినేషన్లు
జనవరి 31న పరిశీలన
ఫిబ్రవరి 3న ఉపసంహరణ అనంతరం తుది జాబితా..
ఫిబ్రవరి 11న ఒకే విడతలో పోలింగ్
రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న..
ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు
16న మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక
అనివార్య కారణాలతో ఈ ఎన్నికలు ఎక్కడైనా జరగకుంటే ఫిబ్రవరి 17న నిర్వహిస్తారు

# సీపీఎస్ఈ ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపుపై మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ఒక ఆఫీస్ మెమోరాండం విడుదల చేసింది.గ్రాట్యుటీ చెల్లింపుల చట్టం-1972కు చేసిన సవరణల నేపథ్యంలో 2017, 2018లో జారీ చేసిన పలు సూచనలను, వివరణలను క్రోడీకరించి ఈ తాజా మార్గదర్శకాలను రూపొందించినట్లు డీపీఈ తెలిపింది. సీపీఎస్ఈలలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్‌లు, నాన్-ఎగ్జిక్యూటివ్‌లు సహా అందరు ఉద్యోగులకు ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొంది.

**2018 మార్చి 29 నుంచి రూ. 20 లక్షలు తప్పనిసరి**

గ్రాట్యుటీ చెల్లింపు చట్టం-1972కు 2018లో సవరణలు చేసి, గ్రాట్యుటీ గరిష్ఠ పరిమితిని రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచుతూ కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సవరించిన నిబంధనలు 2018 మార్చి 29 నుంచి అమల్లోకి వచ్చాయి. దీని ప్రకారం 2018 మార్చి 29 లేదా ఆ తర్వాత ఉద్యోగ విరమణ చేసిన లేదా గ్రాట్యుటీకి అర్హులైన సీపీఎస్ఈ ఉద్యోగులందరికీ రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితి వర్తిస్తుంది. ఇది చట్టబద్ధమైన నిబంధన కాబట్టి, సంస్థల ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా ఈ మొత్తాన్ని తప్పనిసరిగా చెల్లించాలని డీపీఈ తన మెమోరాండంలో స్పష్టం చేసింది.

**గత కాలానికి వర్తించే నిబంధనలు**

అయితే, 2017 జనవరి 1 నుంచి 2018 మార్చి 28 మధ్య కాలానికి సంబంధించిన గ్రాట్యుటీ చెల్లింపులు ఆయా సంస్థల ఆర్థిక స్థోమతపై ఆధారపడి ఉంటాయని కేంద్రం స్పష్టం చేసింది. 2017లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ కాలంలో ఐడీఏ పే స్కేల్‌లో వేతన సవరణ పొందిన ఎగ్జిక్యూటివ్‌లు, నాన్-యూనియనైజ్డ్ సూపర్‌వైజర్లకు వారి సంస్థ ఆర్థిక భారాన్ని మోయగలదా? లేదా? అనే అంశాన్ని బట్టి గ్రాట్యుటీ చెల్లింపులు జరపడానికి అనుమతించారు.

**7వ వేతన సంఘం సిఫార్సులు వర్తించవు**

సీపీఎస్ఈ ఉద్యోగులలో తరచూ తలెత్తే ఒక ముఖ్యమైన అనుమానాన్ని కూడా డీపీఈ నివృత్తి చేసింది. 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాట్యుటీ పరిమితిని 2016 జనవరి 1 నుంచి రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచారు. అయితే, ఈ పెంపు సీపీఎస్ఈ ఉద్యోగులకు వర్తించదని కేంద్రం తేల్చి చెప్పింది. సీపీఎస్ఈ ఉద్యోగులు ఈ ప్రయోజనాన్ని 2016 జనవరి 1 నుంచి క్లెయిమ్ చేసుకోవడానికి వీలులేదని స్పష్టం చేసింది.ఈ ఏకీకృత మార్గదర్శకాలను అన్ని సీపీఎస్ఈలు కచ్చితంగా పాటించేలా చూడాలని, వాటి పరిధిలోని సంస్థలకు ఈ సమాచారాన్ని చేరవేయాలని అన్ని పరిపాలనా మంత్రిత్వ శాఖలను, విభాగాలను డీపీఈ ఆదేశించింది.

# నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అయితే ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సాగే అవకాశం ఉంది. మరోవైపు ఎన్నికలు ముగిసిన తరువాత వస్తున్న పూర్తి స్థాయి బడ్జెట్ కావడంతో సామాన్యుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు అందరూ బడ్జెట్‌పై భారీ ఆశలు పెట్టుకున్నారు.

**గవర్నర్ల తీరు, ఉపాధి హామీ, సర్‌వీ, యూజీసీ నిబంధనలపై చర్చకు ప్రతిపక్షాల పట్టు**

ఈ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ల తీరు, ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్), యూజీసీ నూతన మార్గదర్శకాలు, కొత్త విదేశాంగ విధానం, ఇతర అంశాలపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ఉపాధి హామీని దెబ్బతీయడం, కార్మిక కోడ్‌లను విధించడం, లక్షలాది మంది ఓటర్లను మినహాయించిన ఓటర్ల జాబితాను తీవ్రంగా సమీక్షించడం, అమెరికా నిరంకుశ జోక్యాలను ప్రశ్నించని బలహీనమైన విదేశాంగ విధానం, కేంద్రం కొనసాగించిన సమాఖ్య వ్యతిరేక విధానాలు, రాష్ట్రాలపై ఆర్థిక ఒత్తిడి, గవర్నర్ల దుర్వినియోగం, ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రభావం, ఆర్థిక వ్యవస్థపై అమెరికా విధించిన 50శాతం సుంకం వంటి అంశాలపై పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

ఈ సందర్భంగా సర్‌పై వివరణాత్మక చర్చకు కాంగ్రెస్, టీఎంసీ, వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఓటు చోరీ, సర్, రైతుల ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పునరుద్ధరణ, ఇతర అంశాలపై చర్చించాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో గవర్నర్లు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలపై డీఎంకే, టీఎంసీ, వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. అలాగే ఉన్నత విద్యా సంస్థల్లో కుల ఆధారిత వివక్షను పరిష్కరించే లక్ష్యంతో యూజీసీలో తెచ్చిన కొత్త నిబంధనలపై కూడా పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ అమరావతి రాజధాని బిల్లు అంశాలన్నీ లేవనెత్తింది. భారత్ ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, 16 ఏండ్లలోపు వారికి సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించాలని కూడా పలు పార్టీల ఎంపీలు కేంద్రాన్ని కోరారు. అయితే సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ వ్యవహారాల ఎజెండాను ఇవ్వకపోవడంపై సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ ఇతర సభ్యులు అభ్యంతరం తెలిపారు.

# నేటినుంచే మేడారం జాతర

(మొదటి పేజీ తరువాయి)



భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్నిర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు. ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గ్దదెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు. రూ.100 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9-10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్నవాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం చేరుకుంటారు. గ్దదెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది.

# మున్సిపల్ ఎన్నికల కోసం సర్వం సిద్ధం

## 28 వార్డులకు 53,403 మంది ఓటర్లు - షాద్ నగర్ మున్సిపాలిటీలో 76 పోలింగ్ కేంద్రాలు

### మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన డిసిపి సిహెచ్ శిరీష





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని అధికారులు ఏర్పాట్లను సమీక్షించారు. మంగళవారం సాయంత్రం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే మున్సిపాలిటీలో నామినేషన్ల పర్వం కోసం పూర్తి ఏర్పాట్లు చేశారు. కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను షాద్ నగర్ జోన్ డిసిపి సిహెచ్ శిరీష,ఏసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయకుమార్ తదితరులు కార్యాలయం వద్ద భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. ఈరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న నామినేషన్ల పర్వం కోసం కార్యాలయంలో తగిన ఏర్పాట్లు సమీక్షించారు. మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డితో డిసిపి శిరీష మాట్లాడారు. కార్యాలయానికి సంబంధించిన అన్ని వివరాలను సేకరించారు. ఇదిలా ఉండగా మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, నామినేషన్ల పర్వం కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీలో 28 వార్డుల్లో 53,403 మంది ఓటర్లు ఉన్నారని,76 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించడంలో

# కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం

### ధర్నాలో పాల్గొన బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రాష్ట్రంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్, గ్రాట్యుటీ, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను నెలల తరబడి చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపిస్తూ,బీజేపీ ఎమ్మెల్సీలు శ్రీ ఏవీఎన్ రెడ్డి, మాల్కం కొమరయ్య,అంజి రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద భారీ నిరసన ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయనతో పాటు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు,ఎంపీ డా. లక్ష్మణ్,కాటేపల్లి వెంకట్ రమణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 వేల మందికి పైగా రిటైర్డ్ ఉద్యోగులు తమ చట్టబద్ధ హక్కులైన పెన్షన్, బకాయిల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దయనీయ పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్థిక ఒత్తిడి,మానసిక వేదన కారణంగా సుమారు 50 మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవడంకాంగ్రెస్ పాలనలోని అమానవీయ వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనమని తీవ్ర విమర్శలు చేశారు.ఈ ధర్నాలో పాల్గొని బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు, ఉద్యోగ వర్గాలను వరుస ప్రభుత్వాలు మోసం చేశాయని అన్నారు.గతంలో 317 జీవో పేరుతో ఉద్యోగులను చీల్చి నష్టపరిచారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం "డబ్బులు లేవు" అనే నెపంతో రిటైర్డ్ ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను కాలరాస్తోందని తీవ్రంగా ఆరోపించారు.రిటైర్డ్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం బీజేపీ పోరాటం ఆగదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రతి ఉద్యమంలో బీజేపీ ముందుండి నడుస్తుందని ఆయన తేల్చిచెప్పారు.

ఈ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ సమన్వయం (కో-ఆర్డినేషన్) చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, పెంటయ్య, హన్మంత్ రావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు,పెద్ద సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వలసలు ఆగాలంటే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలి..!

**ప్రాణాలతో వలసలు వెళ్లి తిరిగి శవలై వస్తున్నారు.! -ప్రజా సంఘాల పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ..!**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని చౌదర్ గూడ మండల శివారు ప్రాంతాలలో గిరిజనులు తమ ప్రాంతాలను వదిలి మహారాష్ట్ర ముంబై హైదరాబాద్ నగరం లాంటి ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని బ్రతుకు దేరువు కోసం వలసలు వెళ్లి ప్రమాదాలు చోటుచేసుకోని ప్రాణాలు కోల్పోతున్నారని ఇక్కడ స్థానిక రైతాంగానికి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించి సాగు త్రాగునీరు అందిస్తే తప్ప వలసలు ఆగవని పాలమూరు ఆధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి ప్రజాసంఘాల నాయకులు టీజీ. శ్రీనివాస్ (తెలంగాణ విద్యావంతుల వేదిక)అర్జునప్ప తెలంగాణ ప్రజా (ఫ్రంట్) తిరుమలయ్య (పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కారదర్శి) రవీంద్రనాథ్ పాలమూరు అధ్యయన వేదిక నర్సింలు రామచందర్ తదితరులు జిల్లెడు చౌదర్ గూడ మండల పరిధిలోని చెగిరెడ్డి ఘనపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీలైన పరిధిలోని వేపకుచ్చతండా చింతకుంట తండాల్లో పర్యటించి నిజానిర్ధారణ చేసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాలలో దయనీయ దుస్థితులు ఉన్నాయని సుమారు ఒక్కో తండాలో 80, 90,కుటుంబాలు ఉంటే అందులో నుండి 60,70, కుటుంబాలు మహారాష్ట్ర పూణే ముంబై వలసలు వెళ్లారని ఎంతో కొంత భూమి ఉన్న సాగు చేసుకోవడానికి సాగునీరు లేకనే వలసలు వెళ్తున్నారని ఎన్ని బోర్లు వేసిన చుక్క నీరు రాకపోవడంతో వలసలు వెళ్తున్నారని ఈ వలసలు నివారించాలంటే ఇక్కడ స్థానికంగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలని గత పాలకులు ఈ ప్రాంత రైతులను మోసం చేశారని ప్రస్తుత ప్రభుత్వం కూడా అలాగే మోసం చేస్తుందని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించలేకపోతున్నారని ఇప్పటివరకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మొదటి ప్రియార్టీ ఇవ్వలేదని ఇక్కడ జరిగిన మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రజల జీవితాలతో ప్రభుత్వాలు ఆడుకోవద్దని ఇక్కడ రైతులకు నీళ్లు ఇవ్వకుండా ప్రజలను చంపుతున్నారని లక్ష్మిదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం తీసుకుంటమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ గా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ గా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎంపికయ్యారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు.చైర్మన్ గా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,అదేవిధంగా కన్వీనర్లుగా డాక్టర్ కేతురి వెంకటేష్, డాక్టర్ జూలూరు ధనలక్ష్మిలను ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# వాజేడులో గన్ మిస్ ఫైర్.. ఇద్దరు జవాన్లకు గాయాలు?



**ప్రజావినికిడి,వాజేడు** ములుగు జిల్లాలో పోలీసుల గన్ మిస్ ఫైర్ కావడంతో ఇద్దరు సిఆర్పిఎఫ్ జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి వాజేడు పోలీస్ స్టేషన్ లో సిఆర్పిఎఫ్ క్యాంపులో యుజిబిఎల్, అనే కొత్త రకం గన్ క్లీన్ చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా మిస్ ఫైర్ ఐనట్లు సమాచారం. దీంతో ఇద్దరు జవాన్లకు వీపు, భుజం,నడుము భాగాల్లో గాయాలైనట్లు తెలుస్తోంది. స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం ములుగు వైద్యశాలకు డాక్టర్లు రెఫర్ చేసినట్లు సమాచారం.

# లక్ష్మీ అంబిక రెసిడెన్సీలో కూచిపూడీ, భగవద్గీత పఠనం

### భక్తిశ్రద్ధలతో భారత్ మాత పూజ మహోత్సవం




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జనవరి 27:** పిల్లల్లో ప్రసిప్రాయం నుండే దేశభక్తి, సంస్కృతి సాంప్రదాయాలు కూచిపూడి, భగవద్గీత పఠనం ఒంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ పిల్లల్లో భక్తి భావం పెంపొందించినప్పుడే జీవితం సాఫీగా సాగుతుందని శ్రీ లక్ష్మీ అంబిక రెసిడెన్సీ అధ్యక్షుడు కాసం రాంరెడ్డి పేర్కొన్నారు. భారతదేశం అంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక వివిధ మతాలు, జాతులు, కులాలు, భాషలతో ప్రపంచ దేశాల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును భారత్ తెచ్చుకుందని ప్రముఖులు అన్నారు.ఈ కార్యక్రమానికి బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ సైకాలజీ రేనుక,హైకోర్టు అడ్వకేట్ శిరీషా, డాక్టర్ హరతీ గైకలాజిస్ట్, గడ్డిఅన్నారం కార్పొరేటర్ ప్రేంమహేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు దాసరి ప్రకాష్ సుధాకర్ రెడ్డి,ఆర్ఎస్ఎస్ సభ్యులు సునీల్, వివేక్,బిక్షపతి, శ్రీనివాస్ చారి, లోకేష్,కార్యవర్గ సభ్యులు,శ్రీ లక్ష్మి అంబిక రెసిడెన్సీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం

### టూ వీలర్‌ను వేగంగా ఢీకొన్న టిప్పర్

### ప్రమాదంలో నిండు గర్భిణిగా ఉన్న డాక్టర్ మృతి



వరంగల్లో,**జనవరి27ప్రజావినికిడి** వరంగల్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో నిండు గర్భిణిగా ఉన్న వైద్యురాలు మృతిచెందారు. మట్టెవాడ ఎస్సై శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా చించోలి మండలం బత్తంపల్లికి చెందిన ఎస్.మమతారాణి వైద్యురాలిగా పనిచేస్తున్నారు. నగరంలోని హంటర్‌రోడ్డులోని ఫాదర్ కొలంబో ఆస్పత్రిలో జనరల్ మెడిసిన్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. గతేడాది నారాయణపేట జిల్లాకు చెందిన డాక్టర్ రాఘవేంద్రతో ఆమెకు వివాహం జరిగింది. సోమవారం రాత్రి విధులు ముగించుకొని భర్తతో కలిసి హంటర్ రోడ్డు మీదుగా బైక్‌పై ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో ఏడు మోరీల కూడలి వద్దకు రాగానే వెనక నుంచి వచ్చిన టిప్పర్ వారి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలు కింద పడిపోయారు. 9 నెలల గర్భిణిగా ఉన్న మమతా రాణి తీవ్రంగా గాయపడటంతో స్థానికుల సహాయంతో భర్త నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతిచెందారు. టిప్పర్ డ్రైవర్ అన్సారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని ఝార్ఖండ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

### రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు

### కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

### పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జనవరి27ప్రజావినికిడి**

తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్థపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు–శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

---------------

# మానవ రూప దేవతలు సమ్మక్క-సారక్కలు,

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### మేడారం సందర్శించి, వనదేవతలకు తులాభారంతో ముక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

మానవ రూపంలో పుట్టి అసమానమైన తమ వీరత్వంతో.. కన్నీరు పెట్టించే తమ కథతో..త్యాగాలతో దేవతలుగా కలవబడుతున్న సమ్మక్క- సారక్క లను దర్శించే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మేడారం జాతరను పురస్కరించుకొని గ్రామదేవతలైన సమ్మక్క- సారక్కల ఆలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలను దర్శించుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన అనంతరం అక్కడ సంప్రదాయబద్ధంగా బెల్లంతో చేసే తులాభారంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ తమను నమ్మిన గ్రామ ప్రజలను కాపాడడానికి నారీమణులు అయినప్పటికీ అత్యంత సాహసంగా పోరాటం చేసి ఆనాటి ప్రతాపరుద్రుడిని మెప్పించిన మహనీయులని అన్నారు. అందుకే అక్కడికి గ్రామ ప్రజలు వాళ్లను దేవతలుగా కొలిచి పూజిస్తారని వెల్లడించారు.క్రమంగా ఇక్కడ జాతర జరగడం, దేశవ్యాప్తంగా భక్తజనం ఈక్కడికి తరలి రావడంతో సమ్మక్క సారక్క చరిత్ర ప్రపంచాన్ని తాకిందని ఆయన అన్నారు. ప్రతి యుగంలోనూ మానవాళిని కాపాడేందుకు దేవుడు మనుషుల రూపంలో జన్మిస్తాడని పురాణాలు, ఇతిహాసాల్లో చెబుతున్నారని,అలా బడుగు జీవులను కాపాడేందుకు పుట్టిన దేవతలే సమ్మక్క సారక్కలు అని ఆయన అన్నారు. ఎమ్మెల్యే వెంట లింగారెడ్డిగూడెం ఉప సర్పంచ్ అశోక్,మాజీ ఉపసర్పంచ్ సీతారాం, నర్సప్పగూడ కృష్ణ,నాని, తుపాకుల శేఖర్,కమ్మదనం నవీన్,అంజి ,దర్శన్,రాణా, మహేందర్,తదితరులు ఉన్నారు.

# అక్రెడిటేషన్ల జీవోను సమూలంగా సవరించాలి

### ప్రెస్ స్టిక్కర్ నిబంధన తొలగించండి -మంత్రి ని, స్పెషల్ కమీషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు





**ప్రజావినికిడి(హైదరాబాద్):జనవరి 27:**

మీడియా అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య,రాష్ట్ర కో-కన్వీనర్లు తన్నీరు శ్రీనివాస్, కుడుతాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవి కుమార్, నాయకులు శ్రీధర్, శ్రీనివాస్, రవికుమార్ తదితరులుమంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, సమాచార భవన్ లో కమీషనర్ ప్రియాంక ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.జీవో 252 సవరణ సమూలంగా జరగలేదని, మరోసారి జీవోను పున:సమీక్షించి సవరించాలని వారు కోరారు. జీవో సవరణలో కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు న్యాయం జరగడం లేదని, గతంలో కేబుల్ ఛానల్స్ కు ఐఅండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు,నాలుగు జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేవారని,ఈ విషయాన్ని తాము పలు తమరి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ,సవరించిన జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం బాధాకరమని అన్నారు. యూనియన్ గా తమ అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని, అదే విధంగా ఎంపానల్మెంట్ లేని చిన్న, మధ్య తరహా పత్రికలకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చినట్లు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, అదే విధంగా రెగ్యులర్ గా నడుస్తున్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని వారు మంత్రిని, కమీషనర్ ను కోరారు.

**'ప్రెస్'స్టిక్కర్ నిబంధన తొలగించాలి**

అక్రెడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలకు 'ప్రెస్' అని రాసుకోవాలంటూ జారీ చేసిన సర్క్యులర్ ను రద్దు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కోరారు. ఈ మేరకు ఆయన,పలువురు ఫెడరేషన్ నాయకులు మంగళవారం సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సర్క్యులర్, జర్నలిస్టులను, జర్నలిజం వృత్తిని అవమానించేదిగా ఉందని, జర్నలిస్టులకు కేవలం సంక్షేమ పథకాల కోసం గుర్తింపు కార్డుగా ఇచ్చే అక్రెడిటేషన్ కార్డును జర్నలిస్టుగా గుర్తించేందుకు ప్రామాణికం చేయడం తగదని, అక్రెడిటేషన్ కార్డు ఉన్న వారే తమ వాహనాలకు "ప్రెస్"అని రాసుకోవాలనే నిబంధన సరైంది కాదని,ఈ సర్క్యులర్ నిబంధన ఇటు జర్నలిస్టుల సమాజానికి,అటు జర్నలిజం వృత్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని మామిడి సోమయ్య కమీషనర్ తో అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టులు కాదని, అక్రెడిటేషన్ కార్డు లేని జర్నలిస్టులు చాలా మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల మంది జర్నలిస్టులు వుండగా,వీరిలో సగం మందికి మాత్రమే ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులు ఇస్తున్నదని, మిగతా సగంమంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్ ఎన్ ఐ (ప్రస్తుత పీ ఆర్ జీఐ)రిజిస్ట్రేషన్ పొందిన మీడియా సంస్థలు గుర్తింపు కార్డులతో పనిచేస్తున్నారని అన్నారు. ఎంపానల్మెంట్ లేని మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఉండవని, అంత మాత్రాన ఆ జర్నలిస్టులను జర్నలిస్టులే కాదనే విధంగా తమ వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ పెట్టుకోవద్దంటూ ప్రభుత్వం నిబంధనలు విధించడం సరైంది కాదని అన్నారు. సమాజంలో నకిలీ జర్నలిస్టులను కట్టడి చేయడానికి అనేక మార్గాలున్నాయనిప్రత్యేక రూల్స్ ద్వారా నియంత్రించవచ్చని,అలాంటి చర్యలకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో అసలైన జర్నలిస్టులను అవమానించడం, అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు.ఇప్పటికే అక్రెడిటేషన్ కార్డు లేని అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో తమరు జారీ చేసిన సర్క్యులర్ "మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు"గా అంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సర్క్యులర్ నిబంధన ను వెంటనే ఉపసంహరించాలని మామిడి సోమయ్య కోరారు. దీనిపై పునరాలోచన చేస్తామని, రవాణాశాఖ అధికారులతో చర్చిస్తానని కమీషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు.

# దోచుకుంటున్న కార్పోరేట్ స్కూళ్లు

### తాను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా

### నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం

### 8కోట్లతో అత్యాధునికంగా నిర్మించామన్న కోమటిరెడ్డి



నల్లగొండ్డ,**జనవరి27ప్రజావినికిడి** కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు. నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతానన్నారు. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు. సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ.8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు. తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు బంద్ చేయడం ఖాయమన్నారు. విద్య వ్యాపారం కాదన్న ఆయన... కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం లతో 8 కోట్ల నిర్మాణ వ్యయంతో 3 అంతస్తుల్లో ఈ స్కూల్ ను నిర్మించారు. ప్రతీక్ ఫౌండేషన్ నిర్మించిన ప్రభుత్వ స్కూల్ ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నుండే పోటీచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు. అభివృద్ధి కోసం తాను ఏది అడిగినా సీఎం కాదనరని చెప్పారు. నల్లగొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్ గా మార్చామని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నల్లగొండ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నల్లగొండ పట్టణంలో మరో ఆరు నెలల్లో 24 గంటలు తాగు నీరు అందిస్తానని చెప్పారు. కొడంగల్ కు ఎన్ని నిధులు ఇస్తే తన నియోజకవర్గానికి అన్ని నిధులు ఇవ్వాలని సీఎం ను కోరినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.




# రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు కుదరదు

### మంత్రులతో మాట్లాడే వరకు నిర్ణయం తీసుకోవద్దు

### అధికారులను హెచ్చరించిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

సంగారెడ్డి,**జనవరి27ప్రజావినికిడి**

సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా, పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో పటాన్‌చెరులోని కర్ధనూర్‌కు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని.. దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తాను మాట్లాడేవరకు తరలింపు ఆలోచన చేయొద్దన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది తన సూచన.. హెచ్చరిక అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు విషయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆ శాఖ అధికారులపై ఆయన మండిపడ్డారు. అక్కడి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని 'ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పఠాన్‌చెరు నియోజకవర్గం కర్ధనూర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు. అవసరమైతే అక్కడ ఉన్న పఠాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పఠాన్‌చెరుకు తీసుకెళ్లవచ్చని సూచించారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడే వరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయవద్దన్నారు. ఇది కేవలం సూచన కాదు.. హెచ్చరికగా పరిగణించాలి' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అమరావతి రైతులకు మలివిడత ప్లాట్లు

### 29న లాటరీ ద్వారా కేటాయించనున్న సిఆర్‌డిఏ

అమరావత్డ్, **జనవరి27ప్రజావినికిడి** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఈ నెల 29న మలివిడత ప్లాట్ల కేటాయింపు జరుగనుంది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు ఈ-లాటరీ విధానం ద్వారా ఎ÷-లాట్లు కేటాయించనున్నారు. నిబంధనల ప్రకారం.. పూర్తి పారదర్శకంగా ఈ-లాటరీ పద్ధతిలో ఈ పక్రియను చేపట్టనున్నారు. అయితే ముందుగా ఈ నెల 28న లాటరీ నిర్వహించాలని ప్రణాళిక ఉండగా.. దానిని 29వ తేదీకి వాయిదా వేశారు సీఆర్డీఏ అధికారులు.సీడ్ యాక్సెస్ రోడ్డు అమరావతి నగరానికి ముఖ్యమైన కనెక్టివిటీ ప్రాజెక్ట్. ఈ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇటీవల జనవరి 23న రైతులకు లాటరీ ద్వారా భూములు కేటాయించిన విషయం తెలిసిందే. గతంలో భూ సమీకరణ ఉన్న ప్రాంతాల్లో భూములు వచ్చిన రైతుల్లో కొందరు తమకు వేరే చోట భూములివ్వాలని కోరారు. దీంతో ఈ-లాటరీ పక్రియను అనుసరించడంతో పలువురు రైతులు అభ్యంతరాలు తెలిపారు. అయితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్న సీఆర్డీఏ అధికారులు.. ఈనెల 29న మరోసారి పూర్తిస్థాయిలో ఈ-లాటరీ ద్వారా తుది విడతలో ప్లాట్లను కేటాయిస్తామని పేర్కొన్నారు.

# యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

### నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితుకలు పరిహారం

### సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు



న్యూఢిల్లీ,్డి, **జనవరి27ప్రజావినికిడి**యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

# శ్రీశైలం టోల్ గేటు వద్ద తనిఖీలు

### భారీగా పట్టుబడిన నగదు

నంద్యాల,్డి, **జనవరి27ప్రజావినికిడి)**శ్రీశైలం టోల్‌గేట్ వద్ద భారీగా నగదు పట్టుబడటం కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మహారాష్ట్రకు చెందిన ఓ వాహనంలో రూ.30 లక్షల నగదును అధికారులు గుర్తించారు. టోల్‌గేట్ వద్ద జరిగిన సోదాల్లో ఈ వాహనాన్ని ఆపి సెక్యూరిటీ సిబ్బంది వివరాలు ఆరా తీయగా.. కారు సీట్ కింద ఉన్న బ్యాగులో భారీ మొత్తంలో నోట్ల కట్టలు లభించాయి. నగదుపై కారులోని వ్యక్తులు పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఆ నగదుకు సంబంధించి సరైన పత్రాలనూ చూపలేకపోయారు. కారును, నగదును స్వాధీనం చేసుకున్న శ్రీశైలం పోలీసులు.. విచారణ చేపట్టారు. ఈ డబ్బును ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు? ఎందు కోసం తీసుకొచ్చారనే అనే దానిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. తనిఖీలలో బయటపడిన నగదు వివరాలను ఆదాయపు పన్ను శాఖకు పంపారు అక్కడి అధికారులు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ హౌజింగ్ ఎఇ



ఆదిలాబాద్డ్, **జనవరి27ప్రజావినికిడి** లంచం తీసుకుంటూ ఔట్ సోర్సింగ్ ఏఈ శ్రీకాంత్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని హౌసింగ్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఏఈగా పనిచేస్తున్న శ్రీకాంత్ రూ.10,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డారు. నార్నూర్‌లోని ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయడానికి ఏఈ శ్రీకాంత్ లబ్దిదారుల వద్ద నుంచి రూపాయలు 20,000 డిమాండ్ చేశాడు. దీంతో లబ్దిదారులు ఏసీబీని ఆశ్రయించారు. వారి సూచన మేరకు పదివేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకొని లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితున్ని ఏసీబీ కరీంనగర్ కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.

# టీవీ ఛానెల్ డిబేట్‌లో అవమానం

### గుత్తాకు ఫిర్యాదు చేసిన తక్కళ్లపల్లి

హైదరాబాద్డ్, **జనవరి27ప్రజావినికిడి**టీవీ ఛానెల్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. శాసనమండలి ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అయిన సిరికొండ మధుసూధనాచారి నేతృత్వంలో.. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఛైర్మన్ కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ తన ఫిర్యాదును ఛైర్మన్‌కు అందజేశారు. ఏబీఎన్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఇటీవల ఏబీఎన్‌లో జరిగిన ఓ డిబేట్ సందర్భంగా రవీందర్ రావును గెట్‌అవుట్ అంటూ అవమానించారు. దీనిపై ఆయన ఫిర్యాదు చేశారు. తక్కళ్లపల్లి రవీందర్ రావుతోపాటు వెళ్లి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేతల్లో దేశపతి శ్రీనివాస్, మండలి డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎల్ రమణ, నవీన్‌రెడ్డి ఉన్నారు.

# ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టాలి

**మౌత్ టు మౌత్ ప్రచారం కొనసాగించాలి**
**గుజరాత్ తరహా వరుస గెలుపును సాధించాలి**
**వచ్చే ఎన్నికల్లో ప్రతి బూత్‌లో ఓట్లు పెరగాలే తప్ప తగ్గరాదు**
**పార్టీలో అంతా యువకులే ఎక్కువగా ఉండడం సంతోషం**
**జనసేన, బిజెపి నేతలను కలుపుకుంటూ పోవాలి**
**పార్లమెంటరీ కమిటీల భేటీలో నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం**



అమరావత్డి, **జనవరి27ప్రజావినికిడి**

ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టడంలో కీలకపాత్ర పోషించాలని తెదేపా పార్లమెంట్ కమిటీలతో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు.. గుజరాత్‌లా వరుసగా ఎన్నికల్లో గెలవడం అలవాటు చేసుకోవాలన్నారు.2004, 2009లో తెదేపా గెలిచి ఉంటే అభివృద్ధిలో రాష్ట్రం మరోలా ఉండేదని అన్నారు. 43 ఏళ్ల తెలుగుదేశం పార్టీని 48 ఏళ్ల యువగళం లీడ్ చేస్తోందని.. పార్టీలో ఉన్న ఎక్కువ మంది నేతల సగటు వయసు ఇప్పుడు 48 ఏళ్లు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెదేపా పార్లమెంట్ కమిటీలతో సమావేశం సందర్భంగా సీఎం మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ బూత్‌లో ఓట్లు పెరగాలే కానీ తగ్గ కూడదన్నారు. అందుకు తగ్గట్లుగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి పార్లమెంట్ అధ్యక్షులు ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలంగా తీసుకెళ్లాలి. పవిత్రమైన శ్రీవారి ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారు. కుప్పానికి హంద్రీనీవా నీరు తెస్తున్నామని డ్రామాలు ఆడారు. పూర్తి చేయకుండానే వెలిగొండను జాతికి అంకితం చేశారు. తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పికొట్టడం చాలా ముఖ్యం అని పార్టీ నేతలకు సూచించారు. మీడియాలోనే కాదు..మౌత్ టు మౌత్ చెప్పాలి. అప్పుడే క్లారిటీ వస్తుందని నేతలకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే దిశగా పార్టీ కేడర్‌కు ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. పార్టీ రోజురోజుకూ మరింత సమర్థవంతంగా పని చేసేలా బలోపేతం కావాలని పేర్కొన్నారు. అందుకే పార్టీలో యువతకు కీలక బాధ్యతలు అప్పగించామని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 80 శాతం మంది కొత్త వారికి, విద్యావంతులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చామని గుర్తు చేశారు. దేశంలోనే యువ పార్లమెంట్ కలిగిన పార్టీగా టీడీపీ నిలిచిందని వ్యాఖ్యానించారు. సమర్థులకే పెద్దపీట వేసినట్టు వెల్లడించిన సీఎం, అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే పార్టీ కార్యక్రమాలకు అధ్యక్షులు, సెక్రటరీలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎవరు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారో నివేదికలు తెప్పిస్తామని స్పష్టం చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో పార్లమెంట్ కమిటీల పాత్ర కీలకమని చంద్రబాబు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్లమెంట్ అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీలో పదవులు ఇచ్చేటప్పుడు కార్యకర్తల అభిప్రాయాన్ని తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటున్నామని తెలిపారు. జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిన చంద్రబాబు.. 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే కనీసం పది శాతం అదనంగా సాధించాలనే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కూటమి మరింత బలపడిందని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కంటే ముఖ్యమైనది ఏదీ లేదని, నిర్లక్ష్యం వహించిన వారిని పక్కనపెడతామని హెచ్చరించారు. పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేయాలని, వచ్చిన అధికారాన్ని నిలబెట్టుకోవడం నాయకత్వం, శ్రేణుల బాధ్యత అని పేర్కొన్నారు. కార్యకర్తే పార్టీకి అధినేత అని స్పష్టం చేసిన చంద్రబాబు.. ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగినప్పుడే పార్టీ శాశ్వతంగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పసుపు జెండా కోసం త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఏ పని జరిగినా కార్యకర్తలకు గుర్తింపు ఉండాలని, కార్యకర్తల ద్వారానే పనులు జరగాలన్నారు. సీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని, అనంతపురం జిల్లా ఆదర్శంగా ఉందని ప్రధాని మోదీ కూడా ప్రశంసించారని తెలిపారు. డబ్బులతో మాత్రమే రాజకీయాలు నడవవని, ప్రజల నమ్మకమే అసలైన బలం అని చంద్రబాబు స్పష్టం చేశారు. డీఎస్సీని సమయానికి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, 6 వేల పోలీస్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. స్టైఫండ్‌ను రూ.4,500 నుంచి రూ.12 వేల వరకు పెంచినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడే సమయానికి రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, ఇప్పుడు పాత్ హోల్ ఫ్రీ రోడ్ల దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. పదవులు పొందిన వారి పనితీరును మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తామని, సరిగా పనిచేయకపోతే అవకాశం వేరొకరికి ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా నేతలు, కార్యకర్తల్లో కూడా మార్పులు రావాలని సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే అన్ని ఎన్నికల్లో గెలిచేలా సంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# రాయసముద్రం చెరువును పరిశీలించిన రంగనాథ్

### ఎఫ్‌టిఎల్ పరిధిలో పేదల ఇళ్ల జోలికి వెళ్లమని హామీ

### వరదముంపు నుంచి చెరువులను కాపాడడమే లక్ష్యమని వెల్లడి



సంగారెడ్డ్డి, **జనవరి27ప్రజావినికిడి**

:జిల్లాలోని ఆర్సీపురంలోని రాయసముద్రం చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న పరిణామాలను పరిశీలించారు. రాయసముద్రం చెరువు పరిశీలనలో భాగంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, సోషల్ మీడియాలో హైడ్రా గురించి జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఇప్పటికే నిర్మించబడి, ప్రజలు నివాసం ఉంటున్న ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. హైడ్రా రంగంలోకి దిగగానే ఇళ్లను నేలమట్టం చేస్తుందనే భయాన్ని ప్రజల మనసుల్లో నుంచి తొలగించే ప్రయత్నం చేశారు. నిబంధనల ప్రకారం చెరువుల రక్షణ ముఖ్యం అయినప్పటికీ, సామాన్యులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం తమకు లేదని ఆయన స్పష్టం చేశారు.చెరువుల విషయంలో హైడ్రా ప్రధాన లక్ష్యం వరద ముప్పును నివారించడం. ఇందులో భాగంగా చెరువు అలుగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న నిర్మాణాల పట్ల కఠినంగా ఉండక తప్పదని ఆయన వివరించారు. ఒకవేళ అలుగు ప్రవాహానికి అడ్డంగా ఉండి, నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం కలిగిస్తుంటే.. అలాంటి ఇళ్లను తొలగించడం తప్పనిసరి అవుతుందని చెప్పారు. అయితే, ఇలాంటి సందర్భాల్లో ఇళ్లను కోల్పోయే వారికి ప్రభుత్వం తరపున తగిన నష్టపరిహారం చెల్లిస్తామని ఆయన ప్రకటించారు. ఒకటి రెండు ఇళ్ల కోసం మొండిగా వ్యవహరిస్తే, భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు లక్షలాది మంది ప్రజలు నీట మునిగి ఇబ్బంది పడాల్సి వస్తుందని, అలాంటి విపత్తును ఆపడమే హైడ్రా ప్రాధాన్యత అని వివరించారు. హైడ్రా తీసుకునే ప్రతి చర్య వెనుక ప్రజా ప్రయోజనం దాగి ఉంటుందని రంగనాథ్ తన పర్యటనలో నొక్కి చెప్పారు. లక్షలాది మంది ఇబ్బంది పడకుండా ఉండాలంటే కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, కానీ అవి ఎప్పుడూ చట్టబద్ధంగా , మానవతా దృక్పథంతోనే ఉంటాయని భరోసా ఇచ్చారు. చెరువుల పునరుద్ధరణ , నాలాల ఆక్రమణల తొలగింపు ద్వారా నగరాన్ని వరద ముప్పు నుంచి కాపాడటమే తమ అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# గుంపుమేస్త్రికి ప్రధాన గూఢచారి సంతోష్‌రావు!

**నేను చెప్పే దెయ్యాల్లో మొదటి దెయ్యం అతనే**
**హరీశ్, కేటీఆర్ ఎందుకు వత్తాసు పలుకుతున్నారు?**
**సంతోషీషను సిట్ పిలవడం మంచిదే:కవిత**
**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**
**నిమ్స్ ఆస్పత్రిలో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు పరామర్శ**



**నిమ్స్/హైదరాబాద్ సిటీ్డి, జనవరి27ప్రజావినికిడి**

తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు కేసీఆర్‌కు దూరం చేసిన దుర్మార్గుడు సంతోషీషరావు అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. తాను చెప్పిన దెయ్యాల్లో మొదటి దెయ్యం ఆయనేనని చెప్పారు. పోలీసులు నిజాయతీగా పనిచేస్తే సంతోషీషరావుకు కచ్చితంగా శిక్ష పడుతుందన్నారు. అతనికి కేటీఆర్, హరీశ్ ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. సంతోషీషరావును సిట్ పిలవడం మంచిదేనని.. కానీ, ఆయనకు శిక్ష పడడం అనుమానమే అని చెప్పారు. నిజామాబాద్‌లో గంజాయి ముఠా దాడిలో తీవ్రంగా గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో కవిత మంగళవారం పరామర్శించారు. అండగా ఉంటామని సౌమ్య కుటుంబానికి హామీ ఇచ్చారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. గద్దర్ లాంటి నాయకులు గంటల కొద్దీ గేట్ బయట వేచి చూడడం, ఈటల రాజేందర్ లాంటి వారు బయటకు రావడానికి కూడా ఈ సంతోషీషరావు ముఖ్య కారణమని ఆరోపించారు. గుంపు మేస్త్రికి ప్రధాన గూఢచారి సంతోషీషరావు అన్నారు. కేసీఆర్ సమాచారాన్ని కూడా రేవంత్‌రెడ్డికి చేరవేసేది ఆయనే అని చెప్పారు. కేసీఆర్ ఫాంహౌసీసలో సగం ఇడ్లీ తిన్నారా? పూర్తిగా తిన్నారా? అన్న సమాచారాన్ని కూడా గుంపు మేస్త్రికి అందజేస్తాడని తెలిపారు. గుంపు మేస్త్రికి ప్రధాన గూఢచారి అయిన సంతోషీషరావును శిక్షిస్తారన్న నమ్మకం తనకు లేదన్నారు. నిజంగా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతే కచ్చితంగా ఆ దుర్మార్గుడికి శిక్ష పడుతుందని, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పోలీసులు పని చేయాలని పేర్కొన్నారు. ఉద్యమకారులను కేసీఆర్‌కి దూరం చేసిన పాపం కచ్చితంగా ఆ దుర్మార్గుడికి తగులుతుందని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కరడుగట్టిన నేరస్తుడు అళగురాజాను ఎన్‌కౌంటర్ చేసిన తమిళనాడు పోలీసులు

,జనవరి27ప్రజావినికిడి



తమిళనాడులో మరోసారి పోలీస్ ఎన్‌కౌంటర్ కలకలం సృష్టించింది. పెరంబలూరు జిల్లాలో సోమవారం రాత్రి జరిగిన ఎదురుకాల్పుల్లో కరడుగట్టిన నేరగాడు అళగురాజా హతమయ్యాడు. పోలీసులపై దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించగా ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో అళగురాజా తలకు బుల్లెట్ తగిలి అక్కడికక్కడే మరణించాడు.

వివరాల్లోకి వెళితే.. హత్య, హత్యాయత్నం, బెదిరించి డబ్బు వసూలు చేయడం, కాంట్రాక్ట్ హత్యలు వంటి 30కి పైగా క్రిమినల్ కేసుల్లో అళగురాజా నిందితుడిగా ఉన్నాడు. అత్యంత ప్రమాదకరమైన నేరస్థుడిగా పేరున్న ఇతను, చాలా సంవత్సరాలుగా పోలీసులకు చిక్కకుండా జిల్లాలను మారుస్తూ పరారీలో ఉన్నాడు. ఇటీవల మరో నేరగాడు కాళిముత్తుపై జరిగిన దాడి కేసులో అళగురాజా కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో, నిఘా వర్గాల సమాచారంతో మంగళమెట్ ఇన్‌స్పెక్టర్ నందకుమార్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం ఆదివారం రాత్రి ఊటీలో అళగురాజాను, మరో ఆరుగురు అనుచరులను అరెస్ట్ చేసింది. అనంతరం, నిందితుడు దాచిపెట్టిన ఆయుధాలు, పేలుడు పదార్థాలను రికవరీ చేసేందుకు పెరంబలూరు జిల్లా తిరుమంతురై సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ ఆయుధాలను వెలికితీస్తున్న సమయంలో అళగురాజా అకస్మాత్తుగా కొడవలితో పోలీసులపై దాడికి పాల్పడ్డాడు. లొంగిపోవాలని హెచ్చరించినా వినకుండా దాడిని కొనసాగించడంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఓ పోలీసు అధికారికి గాయాలవగా, అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. అళగురాజా మరణంతో పలు జిల్లాల్లో విస్తరించిన ఓ పెద్ద క్రిమినల్ నెట్‌వర్క్‌ను ఛేదించామని, అతని అనుచరులపై విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.ద

# బంగ్లాదేశ్ జైలు నుంచి 23 మంది భారత మత్స్యకారుల విడుదల.. విశాఖ వాసులు కూడా!

అమరావత్డి,జనవరి27ప్రజావినికిడి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖకు చెందిన 9 మందితో సహా 23 మంది భారతీయ మత్స్యకారులు బంగ్లాదేశ్ జైలు నుంచి విడుదలయ్యారు. వీరు గత కొంతకాలంగా బాగేర్‌హట్ జైలులో ఉంటున్నారు. జైలు అధికారులుఈరోజు మధ్యాహ్నం 11 గంటలకు వారిని బంగ్లాదేశ్ కోస్ట్ గార్డుకు అప్పగించారు.

ఈ సమయంలో భారత హైకమిషన్, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు, పోలీసులు, జిల్లా పరిపాలన ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ హాజరయ్యారు. కోస్ట్ గార్డు సిబ్బంది విడుదలైన మత్స్యకారులను భారీ భద్రతతో మోంగ్లా సీపోర్ట్ కు తీసుకువెళ్లారు.గురువారం వారిని బంగ్లాదేశ్-భారత్ సముద్ర సరిహద్దు మధ్యలో ఇండియన్ కోస్ట్ గార్డుకు అప్పగించే అవకాశం ఉంది. అక్టోబర్ 2025లో ఈ మత్స్యకారులు బంగ్లాదేశ్ జలాల్లోకి ప్రవేశించడంతో ఆ దేశ అధికారులు వారిని అరెస్టు చేశారు. రెండు దశల్లో ఈ మత్స్యకారులు అరెస్టయ్యారు. బంగ్లాదేశ్ నావికాదళం మొదటిసారి 14 మందిని, రెండోసారి 9 మంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుంది. నాటి నుంచి వీరు బాగేర్‌హట్ జైల్లో ఉన్నారు.

# పడిపోతున్న డాలర్.. నిలకడగా రూపాయి

అమరావత్డి,జనవరి27ప్రజావినికిడి



)ప్రపంచ కరెన్సీ మార్కెట్లలో తీవ్ర ఒడుదొడుకులు కొనసాగుతున్నాయి. ప్రధాన కరెన్సీలతో పోలిస్తే అమెరికా డాలర్ బలహీనపడుతుండగా, భారత రూపాయి మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. డాలర్ బలహీనత కారణంగా భారత్‌లోకి విదేశీ సంస్థాగత పెట్టుబడులు (ఖీ××) పెరిగే అవకాశం ఉందని ఎమ్‌కే వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ మంగళవారం విడుదల చేసిన నివేదికలో అంచనా వేసింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చన్న అంచనాలు, అంతర్జాతీయ పరిణామాల కారణంగా డాలర్ విలువ పడిపోతోందని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ సుమారు రూ.90 వద్ద నిలకడగా ఉందని, స్వల్పకాలంలో ఇదే స్థాయిలో కన్సాలిడేట్ కావొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నట్లు తెలిపింది. భారత్ నికర దిగుమతిదారుగా ఉండటం రూపాయిపై భారం మోపుతున్నప్పటికీ, విదేశీ పెట్టుబడులకు అవకాశాలు మెరుగుపడటం మద్దతుగా నిలుస్తుందని వివరించింది.గత 18 నెలలుగా భారత ఈక్విటీ మార్కెట్లలో విదేశీ సంస్థలు నికర అమ్మకందారులుగా ఉన్నాయి. దీంతో పలు రంగాల్లో షేర్ల విలువ ఆకర్షణీయంగా మారింది. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే, డాలర్‌పై రాబడి తగ్గి, భారత్ వంటి వర్ధమాన మార్కెట్ల వైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.“బలహీనపడిన డాలర్, వర్ధమాన మార్కెట్ల వైపు పెట్టుబడుల మళ్లింపు వంటివి అవకాశాలను, అదే సమయంలో నష్టభయాలను కూడా సృష్టిస్తున్నాయి. భారత్‌లో స్థిరమైన ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో విదేశీ పెట్టుబడులు కొనసాగితే, ప్రపంచ ఒడుదొడుకులు ఉన్నప్పటికీ రూపాయి ప్రస్తుత స్థాయిలోనే కొనసాగవచ్చు“ అని ఎమ్‌కే వెల్త్ మేనేజ్‌మెంట్ సేల్స్ హెడ్ పరాగ్ మోరే వివరించారు. 2025 ప్రారంభం నుంచి డాలర్ ఇండెక్స్ దాదాపు 9 శాతం పడిపోయి 98.60 వద్ద ఉంది. అయితే, సముద్ర రవాణా మార్గాలకు అంతరాయాలు లేదా ముడిచమురు సరఫరాలో సమస్యలు తలెత్తితే స్వల్పకాలంలో డాలర్‌కు మళ్లీ డిమాండ్ పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి హెడ్జింగ్ వ్యూహాలు పాటించడం మంచిదని నివేదిక సూచించింది.

# ఇకపై ఎక్కడి నుంచైనా మొబైల్ నంబర్ అప్ డేట్ చేసుకునే వీలు

## ఈ నెల 28 నుంచి అమలు రానున్న సదుపాయం!

### యూఐడీఏఐ కీలక ప్రకటన

అమరావత్డి,జనవరి27ప్రజావినికిడి

ఆధార్ కార్డు సేవలను మరింత సరళతరం చేయడానికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ను అప్ డేట్ చేసుకునే విషయంపై కీలక ప్రకటన చేసింది. ఇకపై ఎక్కడి నుంచైనా మొబైల్ నెంబర్ ను అప్ డేట్ చేసుకునే సదుపాయం కల్పించనుంది.దీని కోసం త్వరలో కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపింది. ఆధార్ సేవలను మరింత సౌకర్యవంతంగా వినియోగించుకునేలా చేయడమే దీని ఉద్దేశమని తెలిపింది. ఈ నెల 28 తర్వాత ఈ సౌకర్యం అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది.




# యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తి

## లోకేశ్‌కు అభినందనలు తెలిపిన మంత్రులు, పార్టీ నేతలు -పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు

అమరావత్డి,జనవరి27ప్రజావినికిడి



యువగళం పాదయాత్ర ప్రారంభించి మూడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. మంగళవారం ఉదయం పార్టీ కార్యాలయానికి చేరుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌కు టీడీపీ నేతలు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. యువగళం పాదయాత్ర మూడేళ్ల సందర్భాన్ని గుర్తుచేస్తూ లోకేశ్‌తో కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. ఏపీ రాజకీయాల్లో యువగళం పాదయాత్ర గేమ్ ఛేంజర్‌గా నిలిచిందని ఆ పార్టీ నేతలు కొనియాడారు. రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే లక్ష్యంగా యువగళం సాగిందని గుర్తుచేసుకున్నారు. 2023 జనవరి 27న కుప్పంలోని శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత ప్రారంభమైన యువగళం పాదయాత్ర.. 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మున్సిపాలిటీలు/ మండలాలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర కొనసాగింది. లోకేశ్ పాదయాత్ర నిర్వహించిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఈ యాత్ర విజయానికి నిదర్శనంగా నిలిచింది. లోకేశ్‌కు రాష్ట్ర పార్టీ అధ్యక్షుల్లు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, సోమిరెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, ఉగ్ర నరసింహారెడ్డి, గణబాబు, ఆదిరెడ్డి వాసు, ఎంఎస్ రాజు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి, వేపాడ, గ్రీష్మ, కార్పొరేషన్ ఛైర్మన్లు, తదితరులు అభినందనలు తెలియజేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో లోకేశ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు మహిళా మంత్రులు అనిత, సవిత. ఈ సందర్భంగా పాదయాత్ర ప్రారంభం నాటి స్మృతులను నేతలు గుర్తుచేసుకున్నారు. నేడు ప్రజలు సంతోషంగా, ప్రశాంతంగా ఉండటానికి యువగళం పాదయాత్రది ప్రధాన పాత్ర అని మంత్రులు అన్నారు. ఎన్నో నిర్బంధాలు, ఆటంకాలను తట్టుకుంటూ, ప్రభుత్వ అవమానాలను భరిస్తూ.. ప్రజల కోసం నాడు లోకేశ్ పాదయాత్ర కొనసాగించారని తెలిపారు. నేడు తమకు పదవులు వచ్చాయంటే అందుకు కారణం కూడా యువగళం పాదయాత్రే అని మంత్రులు వెల్లడించారు.

---------------

# రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలి

**16 ఏళ్ల లోపు యవతకు సోషల్ మీడియాను దూరం చేయాలి**

**పొగాకుపై సెస్ బదులు జిఎస్టీతో తీవ్ర గందరగోళం**

**అఖిలపక్ష భేటీలో టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్**



అమరావత్డి,జనవరి27ప్రజావినికిడిఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రభుత్వాన్ని కోరారు. అఖజలపక్ష భేటీలో ఆయన టిడిపి పక్షాన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ప్రయోజనాలతో పాటు దేశవ్యాప్త సమస్యలను లేవనెత్తినట్లు ఎంపీ తెలిపారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భేటీలో ప్రధానంగా 16 ఏళ్లలోపు యువతకు సోషల్ మీడియా అందుబాటులో లేకుండా నిషేధించాలనే అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. పొగాకుపై సెస్ స్థానంలో జీఎస్టీ ప్రవేశపెట్టడం వల్ల చాలా గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. పొగాకు వాణిజ్యం స్తంభించి పోయిందని.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు. ఈ అంశంపై చర్చ జరిగి సమస్య పరిష్కారం జరగాలని కోరానన్నారు. ఛార్జ్‌షీట్ నమోదైనా చాలా మంది క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని, ఈ అంశంపైనా పార్లమెంటులో చర్చ అవసరమని లేవనెత్తినట్టు ఎంపీ చెప్పారు. పూర్వోదయ పథకం కింద ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలను చేర్చినట్లే ఆంధ్ర ప్రదేశ్‌కూ ఈ పథకం వర్తింపజేయాలని.. దీనిపై చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. గతంలో జల్ జీవన్ మిషన్ కింద ఏపీకి 26 వేల కోట్లు మంజూరైనా.. రాష్ట్ర వాటా కింద నిధులు సమకూర్చాల్సి వస్తుందని, కేవలం రూ.2 వేల కోట్ల కేంద్ర నిధులు మాత్రమే వినియోగించుకున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చగలిగితే రాష్ట్రం వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉందని, ఈ అంశంపై చర్చ జరగాలని ప్రతిపాదించామని లావు శ్రీకృష్ణదేరాయలు పేర్కొన్నారు. ఢిల్లీలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష భేటీ నిర్వహించింది కేంద్రం. ఈ సమావేశానికి వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లు హాజరయ్యారు. టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, వైసీపీ నుంచి మిథున్ రెడ్డి, పిల్లి సుభాశ్ చంద్రబోస్, బీఆర్ఎస్ నుంచి కేఆర్.సురేశ్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

--------

# విజయసాయిరెడ్డి సైతం పాదయాత్ర...

## జగన్ కంటే ముందే ?

అమరావత్డి,జనవరి27ప్రజావినికిడి



వైసీపీ మాజీ నేత, మాజీ ఎంపీ వి విజయసాయిరెడ్డి నేను సైతం అంటూ పాదయాత్రకు సిద్ధపడుతున్నారని ప్రచారం సాగుతోంది. విజయసాయిరెడ్డి తాజాగా ఒక స్టేట్మెంట్ ఇచ్చారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోలేదు అని. అంతే కాదు జస్ట్ గ్యాప్ మాత్రమే ఇచ్చాను అని. గత ఏడాది జనవరి 25న తాను రాజకీయాల నుంచి తప్పుకోవాలని అనుకున్నాను అని ఈ ఏడాదితో తాను పెట్టుకున్న గడువు పూర్తి అయింది అని చెప్పకనే చెప్పారు. అందువల్ల తాను రాజకీయంగా ఇంకా చురుకుగా ఉంటాను అని సంకేతాలు ఇచ్చేశారు. అంతే కాదు తాను చేరబోయేది ఏ పార్టీలో అన్నది కూడా తొందరలో చెబుతాను అని ఆయన అంటున్నారు. ాశ్రీంశీ =ఝు౦ - 'అమరావతి'పై కేంద్రం బిల్లు.. వైసీపీ స్టాండ్ ఇదే.. జనంలోకి వెళ్లి మరీ : ఇదిలా ఉంటే విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాల్లో చాలా కాలం పాటు ఉన్నారు. ఆయనకు ఏపీ రాజకీయాల మీద అవగాహన ఉంది. దాంతో ఆయన ప్రజలలో ఏముందో జనం భావన ఏమిటి అన్నది తెలుసుకోవడానికి పాదయాత్రకు సిద్ధమవుతున్నారు అని అంటున్నారు. అంతే కాదు ప్రతీ జిల్లాలో ఆయనకు వైసీపీ నుంచి తెలిసిన వారు ఉన్నారు. దాంతో ఆయన జనంలోకి వెళ్తే ఆదరణ ఎలా ఉంటుందో అలాగే తనతో నడచి వచ్చే వారు ఎవరో స్వయంగా తెలుసుకుంటారు అని అంటున్నారు. ఆ మీదట అన్నీ ఆలోచించి కీలక నిర్ణయం దిశగా అడుగులు వేయవచ్చు అన్నది విజయసాయిరెడ్డి మాస్టర్ ప్లాన్ గా ఉంది అని అంటున్నారు.

విజయసాయిరెడ్డికి బీజేపీ పెద్దలతో మంచి సంబంధాలు ఉన్నాయని అంటారు. అయితే బీజేపీ ఏపీ కూటమిలో ఉంది. దాంతో బీజేపీలో చేరేందుకు ఆయనకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని ప్రచారం అయితే చాలా కాలంగా సాగుతోంది. దాంతో బీజేపీతో చేరడం కంటే సొంతంగా తాజకీయం చూసుకోవాలన్న రెండవ ఆలోచన కూడా విజయసాయిరెడ్డి చేస్తున్నారు అని అంటున్నారు. అంటే సొంతంగా పార్టీ పెట్టి దానిని ఏపీలో విస్తరించాలని చూస్తున్నారు అని అంటున్నారు.

: ఈ మధ్యనే విజయసాయిరెడ్డి శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చినపుడు కొత్త పార్టీ అవసరం అయితే తానే స్థాపిస్తాను అని కూడా సంచలన ప్రకటన చేశారు. ఇపుడు అందులో భాగంగనే ఆయన జనంలోకి వెళ్తున్నారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే విజయసాయిరెడ్డి పాదయాత్ర ఈ ఏడాది జూన్ లో స్టార్ట్ అవుతుంది అని అంటున్నారు. ఈ పాదయాత్ర ద్వారా ఆయన ప్రజలతో మమేకం అయి ఏపీ ప్రజల ఆలోచనలు రాష్ట్రంలో కొత్త పార్టీకి ఉండే అవకాశాలు రాజకీయ శూన్యత ఏ మేరకు ఉంది అన్నది కూడా అంచనా వేసుకుంటారు అని చెబుతున్నారు. అంతే కాదు జనసేన మాదిరిగా తన పార్టీని బీజేపీకి సన్నిహితంగా మార్చే ఆలోచనలో కూడా ఆయన ఉన్నారని చెబుతున్నారు.

: వైసీపీ అధినేత జగన్ పాదయాత్రను 2027 మధ్యలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆయనే స్వయంగా ప్రకటించారు. అయితే ఇపుడు జరుగుతున్న ప్రచారం బట్టి చూస్తే జగన్ కంటే ఏడాది ముందే విజయసాయిరెడ్డి జనంలోకి వెళ్తారు అని అంటున్నారు. అలా విజయసాయిరెడ్డి పాదయాత్ర సాగబోతోంది అని అంటున్నారు. మరి విజయసాయిరెడ్డి పాదయాత్ర గురించి వస్తున్న వార్తలు కానీ జరుగుతున్న ప్రచారం కానీ వాస్తవ రూపం దాల్చితే ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టే అవకాశాలు అయితే ఉంటాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# తిలక్ వర్మపై రోహిత్ శర్మ ప్రశంసలు..



ఏ టీమ్ నుంచైనా ఎక్కువ మంది సీనియర్ ప్లేయర్స్ రిటైర్ అయిపోతే కొంత బ్యాలెన్స్ తప్పుతుంది. కానీ ఇండియా టీ20 టీమ్‌కి ఆ సమస్య రాలేదు. రోహిత్, కోహ్లీ, జడేజా రిటైర్మెంట్ సమయానికి చాలా మంది యంగ్ ప్లేయర్స్ ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నారు. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకున్నారు, స్టార్స్ ప్లేయర్స్‌గా ఎదిగారు. ఈ లిస్టులో యంగ్ సెన్సేషన్ తిలక్ వర్మ ఒకడు. ఈ తెలుగు కుర్రాడు చేజింగ్‌లో మాస్టర్ అనిపించుకున్నాడు. అతని మొత్తం యావరేజ్ 39.93, కానీ చేజింగ్‌లో 68.00గా ఉంది. 23 ఏళ్ల తిలక్.. ఛేజింగ్‌లో ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా ఇన్నింగ్స్‌ని ముందుకు తీసుకెళ్లి ఫినిష్ చేయడంలో టాప్ అని ప్రూవ్ చేశాడు. ఇండియా మాజీ కెప్టెన్, స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ కూడా ఇదే మాట అన్నాడు. ఇండియన్ క్రికెట్ చాలా మంది గ్రేట్ ఛేజర్స్‌ని చూసింది. విరాట్ కోహ్లీ చాలా సంవత్సరాలు ఈ బాధ్యతను మోశాడు. తిలక్ ఇప్పటికీ తన కెరీర్ ప్రారంభంలోనే ఉన్నాడు, కానీ అతను చూపిన ప్రభావం గొప్పది. తిలక్ ఆడిన ఇంటర్నేషనల్ టీ20లలో, చేజింగ్‌లో ఎనిమిది సార్లు నాటౌట్‌గా ఉన్నాడు, వీటిలో ఇండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. మ్యాచ్ చేజారిపోతుందనుకున్న ప్రతిసారి తిలక్ ఇన్నింగ్స్ నిలబెట్టింది. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 166 పరుగులు చేయాలి, 116కే ఏకంగా 6 వికెట్లు కోల్పోయింది. తిలక్ 72 రన్స్ కొట్టి టీమ్‌ని గెలిపించాడు. 2025 ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌తో జరిగిన హై ప్రెజర్ మ్యాచ్‌లో భారత్ 20 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. మరోసారి తిలక్ కూల్‌గా ఆడుతూ ఛేజింగ్ ఫినిష్ చేశాడు. పరిస్థితి ఎంత కఠినంగా ఉంటే, తన ఆలోచన అంత క్లియర్‌గా ఉంటుందని తిలక్ నిరూపించాడు. తిలక్ మైండ్‌సెట్ గురించి టీమిండియా, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఓపెన్‌గా మాట్లాడాడు. 2022లో తొలి ఐపీఎల్ సీజన్ నుంచి తిలక్ సెల్ఫ్ బిలీఫ్ చూపించాడని చెప్పాడు. తనను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందు పంపమని అడిగాడని, గేమ్ ఫినిష్ చేస్తానని హామీ ఇచ్చాడని పేర్కొన్నాడు. అవకాశం ఇచ్చినప్పుడు చేసి చూపించాడని కూడా తెలిపాడు. తిలక్ ఆత్మవిశ్వాసంతో మాట్లాడాడని, అహంకారం కొంచెం కూడా లేదని రోహిత్ చెప్పాడు. తన గేమ్ గురించి అతడికి ఫుల్ క్లారిటీ ఉందని, బాధ్యత తీసుకోవడానికి ఆకలితో ఉన్నాడని చెప్పాడు. ఆ ఆట్టిట్యూడ్ తిలక్‌లో అలానే ఉందన్నాడు. 'తిలక్ ఒక బిగ్-మ్యాచ్ ప్లేయర్. ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు నిలబడగల వ్యక్తి. పాకిస్తాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్ ఇందుకు బెస్ట్ ఎగ్జాంపుల్. వికెట్లు పడిపోతున్నాయి, క్రౌడ్ చాలా లౌడ్‌గా ఉంది. తిలక్ తన వయస్సుకు మించిన మెచ్యూరిటీతో అన్నీ హ్యాండిల్ చేశాడు.' అని రోహిత్ తెలిపాడు. తిలక్ ప్రస్తుతం సర్జరీ నుంచి కోలుకుంటున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ఇండియా - న్యూజిలాండ్ టీ20 సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. కానీ 2026 టీ20 వరల్డ్ కప్ సమీపిస్తుండటంతో తిలక్ వర్మ రికవరీ అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. టీ20 టీమ్‌లో రెగ్యులర్ ప్లేయర్‌గా మారిన ఈ తెలుగబ్బాయి వరల్డ్ కప్ స్క్వాడ్‌లో కచ్చితంగా ఉండాలని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

# మూడు జట్లతోనే టీమిండియాకు ముప్పు!

అప్‌కమింగ్ ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి టీమిండియా అన్ని విధాల సిద్ధమైంది. ఈ మెగా టోర్నీకి చివరి సన్నదతగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. ఇప్పటి వరకు జరిగిన మూడు టీ20ల్లో పూర్తి ఆధిపత్యం చెలాయించి ఏకపక్ష విజయాలను సాధించింది. ముఖ్యంగా గౌహతి వేదికగా జరిగిన మూడో టీ20లో 154 పరుగుల లక్ష్యాన్ని 10 ఓవర్లలోనే ఛేదించి ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టించింది. భీకర బ్యాటింగ్ లైనప్‌కు ఫిదా అయిన దిగ్గజ క్రికెటర్లు గవాస్కర్, సైమన్ డౌల్.. టీమిండియాకు టీమిండియానే పోటీ అని కొనియాడారు. విధ్వంసకర బ్యాటింగ్.. మెరుపులాంటి ఫీల్డింగ్, కత్తిలాంటి బౌలింగ్‌తో సమతూకంగా కనిపిస్తున్న టీమిండియాకు మెగా టోర్నీలో మూడు జట్లతో ముప్పు పొంచి ఉంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే ఏ హోమ్ జట్టు టైటిల్ గెలవలేదు. ఈ రికార్డ్ కూడా భారత్‌ను కలవరపెడుతోంది. మెగా టోర్నీ లీగ్ దశలో టీమిండియాకు తిరుగులేకున్నా.. సూపర్-8లో గట్టి పోటీ ఎదురు కానుంది. నమీబియా, నెదర్లాండ్స్, అమెరికా, పాకిస్థాన్‌లతో గ్రూప్-ఏలో ఉన్న ఆతిథ్య భారత్ ఈజీగా సూపర్-8కు అర్హత సాధిస్తోంది. పాకిస్థాన్‌తో కాస్త పోటీ ఎదురైనా.. గతంతో పాటు ఇటీవల రికార్డ్‌లను పరిగణలోకి తీసుకుంటే టీమిండియాదే పైచేయిగా కనిపిస్తోంది. సూపర్-8లో టీమిండియాకు ఆస్ట్రేలియా గట్టి పోటీనిచ్చే అవకాశం ఉంది. ఐసీసీ టోర్నీల్లో ఆస్ట్రేలియాను ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేం. ముఖ్యంగా ఆసియా పిచ్‌లపై ఆసీస్ దుమ్మురేపుతోంది.



ఆడమ్ జంపా వంటి నాణ్యమైన స్పిన్నర్‌తో పాటు ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ వంటి డేంజరస్ హిట్టర్లు ఆ జట్టులో ఉన్నారు. తీవ్ర ఒత్తిడిలోనూ రాణించడం వారికి వెన్నతో పెట్టిన విద్య. భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023లో టీమిండియాను ఓడించే ఆసీస్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. మరోసారి అదే ఫలితాన్ని రిపీట్ చేసి విశ్వవిజేతగా నిలవాలనే పట్టుదలతో ఆసీస్ ఉంది. ఐపీఎల్ కారణంగా ఇక్కడి పిచ్‌లపై ఆసీస్ ఆటగాళ్లకు మంచి పట్టు ఉంది. ఈ క్రమంలోనే టీమిండియాకు ఆసీస్ గట్టి పోటీదారి కానుంది. పొట్టి ఫార్మాట్‌లో భారత్ తరహాలోనే అత్యంత దూకుడుగా ఆడే జట్టు ఇంగ్లండ్. హ్యారీ బ్రూక్ సారథ్యంలో ఆ జట్టు భీకరంగా కనిపిస్తోంది. జోస్ బట్లర్, లియామ్ లివింగ్ స్టోన్ వంటి హిట్టర్లతో ఇంగ్లండ్ బలంగా ఉంది.

# ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీతో చెలరేగిన వైభవ్ సూర్యవంశీ

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. అండర్-19 ప్రపంచ కప్ 2026 సూపర్ సిక్స్ లో భాగంగా జింబాబ్వే జరుగుతూన్న మ్యాచ్ లో బౌలర్లను ముప్పుతిప్పలు పెడుతూ కేవలం 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసి సంచలనం సృష్టించాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌లో అతను 4 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. అండర్-19 ప్రపంచ కప్‌లో ఇది మూడవ వేగవంతమైన అర్ధ సెంచరీగా నిలిచింది. ఇది టోర్నమెంట్‌లో ఉమ్మడి రెండో వేగవంతమైన అర్ధ సెంచరీగా మారింది. (జపాన్ ప్లేయర్ విల్ మలాజుక్ 23 బంతుల్లో చేసినదే మొదటి స్థానంలో ఉంది). అండర్-19 ప్రపంచ కప్‌లో ఇది మూడవ వేగవంతమైన అర్ధ సెంచరీగా నిలిచింది. బంగ్లాదేశ్‌పై 72 పరుగులు చేసిన తర్వాత ఈ టోర్నమెంట్‌లో ఇది వైభవ్ రెండవ అర్ధ సెంచరీగా నిలిచింది. అతను 41.50 సగటుతో 166 పరుగులు, 133.87 స్ట్రైక్ రేట్‌తో ఈ టోర్నమెంట్‌లో భారతదేశం తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఆయుష్ మాత్రే, ఆ తర్వాత వైభవ్ సూర్యవంశీ ఒకే ఓవర్‌లో అవుట్ అయ్యారు. ఆయుష్ 19 బంతుల్లో 21 పరుగులు చేశాడు. ఆ తర్వాత అతను ఐదవ



బంతికి వైభవ్ సూర్యవంశీని అవుట్ చేసి జింబాబ్వేకు మూడో వికెట్ ఇచ్చాడు. వైభవ్ 30 బంతుల్లో 50 పరుగులు చేశాడు. బులవాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో జింబాబ్వే టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది.

# న్యూజిలాండ్ జట్టులో ప్రక్షాళన

ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న న్యూజిలాండ్ క్రికెట్ జట్టుకు గడ్డు కాలం నడుస్తోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఇప్పటికే జరిగిన మొదటి మూడు మ్యాచుల్లోనూ చిత్తుగా ఓడిపోయిన కివీస్, సిరీస్‌ను 0-3తో భారత్‌కు అప్పగించింది. ఈ నేపథ్యంలో తమ జట్టును ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్న న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు, ఇద్దరు ఆటగాళ్లను జట్టు నుండి విడుదల చేసి, వారి స్థానంలో సీనియర్ ఆటగాళ్లను ఆహ్వానించింది. వచ్చే నెలలో జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా ఈ మార్పులు అత్యంత ప్రాధాన్యతను సంతంతరించుకున్నాయి. భారత్‌తో జరిగిన మొదటి మూడు మ్యాచుల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన వేగవంతమైన బౌలర్ క్రిస్టియన్ క్లార్క్ మరియు ఓపెనింగ్ బ్యాటర్ టిమ్ రాబిన్సన్లను న్యూజిలాండ్ మేనేజ్‌మెంట్ జట్టు నుండి తప్పించింది. వీరిద్దరూ స్వదేశానికి తిరిగి వెళ్లనున్నారు. టీ20 ప్రపంచకప్‌కు ముందు జట్టు కలయికను సరిచూసుకోవడంలో భాగంగా యువ ఆటగాళ్లకు బదులు అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ భావిస్తున్నారు. సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచుల కోసం న్యూజిలాండ్ జట్టులోకి ముగ్గురు కీలక ఆటగాళ్లు వచ్చి చేరారు. జిమ్మీ నీషమ్: ఐపీఎల్, వివిధ దేశాల లీగ్ మ్యాచుల్లో ఆడిన అనుభవం ఉన్న నీషమ్, ఆల్‌రౌండర్‌గా జట్టుకు సమతుల్యతను తీసుకురానున్నాడు. లూకీ ఫెర్గూసన్: తన వేగంతో భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టగల సామర్థ్యం ఫెర్గూసన్‌కు ఉంది. భారత పిచ్‌లపై అతనికి ఉన్న అవగాహన జట్టుకు కీలకం కానుంది.



# అభిషేక్‌కు ఇషాన్ కిషన్ సరైన జోడి..

టి20 ప్రపంచకప్ 2026 ఆరంభం అవ్వడానికి కొన్ని రోజుల సమయం మాత్రమే ఉంది. ఫిబ్రవరి 7న టి20 ప్రపంచకప్ ఆరంభం కానుంది. ఈసారి ప్రపంచకప్ భారత్, శ్రీలంకలు వేదికలుగా జరగనుంది. మార్చి 8 వరకు జరుగుతుంది. అంతేకాకుండా ఈసారి జరిగే వరల్డ్ కప్‌లో ఏకంగా 20 జట్లు పాల్గొంటున్నాయి. బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ ప్రపంచకప్‌లో ఆడనుంది. ఇక ఈ ప్రపంచకప్‌నకు ముందు టీమిండియా కివీస్‌తో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడుతోంది. తొలి మూడు టి20ల్లో టీమిండియాదే పైచేయి. మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే భారత్ సిరీస్‌ను సొంతం చేసుకుంది. చివరి రెండు టి20లను కూడా ప్రపంచకప్‌కు వార్మప్ మ్యాచ్‌లుగా ఉపయోగించుకోవాలని చూస్తోంది. ఇక ఈ టి20 ప్రపంచకప్‌నకు ముందు ఒక సమస్య టీమిండియాను వేధిస్తోంది. అదే ఓపెనింగ్ సమస్య. మొన్నటి వరకు గిల్ ఓపెనర్‌గా ఉంటూ విఫలం అయ్యాడు. ఇక తాజాగా సంజూ సామ్సన్ అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేస్తున్నాడు. అయితే తొలి మూడు టి20ల్లోనూ అతడు ఘోరంగా విఫలం అయ్యాడు. ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయాడు. ఈ క్రమంలో టి20 ప్రపంచకప్‌లో సంజూ సామ్సన్‌ను బెంచ్‌కే పరిమితం చేసి ఇషాన్ కిషన్‌ను ఓపెనర్‌గా పంపాలనే డిమాండ్ వినిపిస్తుంది. అభిషేక్ శర్మకు సరైన జోడి అతడే అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. తొలి టి20లో విఫలం అయిన ఇషాన్ కిషన్ ఆ తర్వాత జరిగిన రెండు టి20ల్లోనూ రెచ్చిపోయి ఆడాడు.

# దుమ్మురేపిన ముంబై ఇండియన్స్



వుమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో జోరు కనబర్చిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఒక్కసారిగా ఢీలా పడింది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ కొట్టిన దెబ్బకు విలవిలలాడుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లో ఓడి డేంజర్ జోన్‌లో నిలిచింది. మరోవైపు ప్లే ఆఫ్స్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ దుమ్మురేపింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ నాట్ సీవర్ బ్రంట్(57 మ్యాచ్‌ల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 100) విధ్వంసకర శతకంతో 15 పరుగుల తేడాతో ఆర్‌సీబీని ముంబై ఓడించింది. ఈ గెలుపుతో లీగ్ ప్రారంభ మ్యాచ్‌లో ఎదురైన మ్యాచ్‌కు ముంబై ప్రతీకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నాట్ సీవర్ నాటు కొట్టుడుకు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 199 పరుగులు చేసింది. హీలీ మాథ్యూస్(39 బంతుల్లో 9 ఫోర్లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(12 బంతుల్లో 20) దూకుడుగా ఆడింది. ఆర్‌సీబీ బౌలర్లలో లారెన్ బెల్ రెండు వికెట్లు తీయగా.. నదినే డీక్లెర్క్, శ్రేయాంక పాటిల్ చెరో వికెట్ తీసారు. అనంతరం ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 184 పరుగులు చేసింది. రిచా ఘోష్(50 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లతో 90) ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. గ్రేస్ హ్యారీస్(15), స్మృతి మంధాన(6), జార్జియో వోల్(9), గౌతమి నాయక్(1) తీవ్రంగా నిరాశపర్చారు. రిచా ఘోష్‌కు అండగా ఒక్క బ్యాటర్ రాణించినా ఫలితం మరోలా ఉండేది. ముంబై బౌలర్లలో హీలీ మాథ్యూస్(3/10) ఆర్‌సీబీ పతనాన్ని శాసించింది. షబ్నీమ్ ఇస్మాయిల్, అమెలియా కేర్ రెండేసి వికెట్లు తీయగా.. అమన్‌జోత్ కౌర్ ఒక వికెట్ తీసింది. వరుసగా 5 విజయాలతో ఇప్పటికే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకున్న ఆర్‌సీబీ.. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి నేరుగా ఫైనల్ చేరే అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇప్పటికిప్పుడు ఆర్‌సీబీకి వచ్చిన ప్రమాదం ఏం లేదు. యూపీ వారియర్స్‌తో గురువారం జరిగే తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో విజయం సాధిస్తే ఏ జట్టుతో సంబంధం లేకుండా ఆర్‌సీబీ ఫైనల్ చేరుతుంది. కానీ ఆ జట్టులో కూడా ఓడితే మాత్రం.. గుజరాత్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఈ రెండు జట్లు తమ చివరి రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే 10 పాయింట్స్‌తో నిలుస్తాయి. ఇప్పటికే ఆర్‌సీబీ 10 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. అప్పుడు మెరుగైన రన్ రేట్ ఉన్న జట్టు ఫైనల్ చేరుతుంది. ఈ రెండు జట్లతో పోలిస్తే ఆర్‌సీబీ రన్‌రేట్ మెరుగ్గా ఉంది. ఆఖరి మ్యాచలో ఓడినా రన్‌రేట్ కాపాడుకుంటే ఆర్‌సీబీకి ఫైనల్ బెర్త్ దక్కుతుంది. కానీ ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఓడితే ఆర్‌సీబీ ఆత్మ విశ్వాసం దెబ్బతిననుంది. ఆర్‌సీబీ తమకు అలవాటైన రీతిలోనే ఒక్క మ్యాచ్ ఓడితే వరుసగా చేతులెత్తేస్తోంది.



# మేలో దేవర-2 షూటింగ్

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'కు సీక్వెల్‌పై అప్డేట్ వచ్చింది. 2024లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దీనిపై పెద్దగా అప్‌డేట్స్ రాకపోవడంతో నెట్టింట రకరకాల వార్తలు ప్రచారమయ్యాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత సుధాకర్ ఓ కార్యక్రమంలో 'దేవర 2'అప్‌డేట్ పంచుకున్నారు. ఈ ఏడాది మేలో దీని సీక్వెల్ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'దేవర' విడుదలై ఏడాదైన సందర్భంగా గతేడాది సెప్టెంబర్‌లో నిర్మాణసంస్థ ఈ సీక్వెల్‌పై ఓ పోస్ట్ పెట్టింది. 'ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది.'దేవర 2'పై కొరటాల గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో మాట్లాడి అంచనాలు పెంచేశారు. మొదటిభాగం కంటే రెండో భాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు. పార్ట్-1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు

## జననాయగన్‌కు మరోమారు చుక్కెదురు

### సింగిల్ బెంచ్ తీర్పును పక్కన పెట్టిన హైకోర్టు



విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన్'కు మరోసారి చుక్కెదురైంది. 'జన నాయగన్' యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తీర్పును మద్రాసు హైకోర్టు మంగళవారం పక్కనపెట్టింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని తిరిగి సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది. సెన్సార్ బోర్డుకు తన వాదనలు వినిపించడానికి న్యాయపరమైన అవకాశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు పేర్కొంది. అలాగే, ఈ వ్యవహారాన్ని రివైజింగ్ కమిటీకి పంపిన నిర్ణయం సరైనదా కాదా.. అనే అంశాన్ని సింగిల్ జడ్జి స్వేచ్ఛగా పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చని హైకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తగినవిధంగా మరోసారి విచారణ చేసి ఆదేశాలు జారీ చేసే అధికారం సింగిల్ బెంచ్‌కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. జన నాయగన్‌కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు జనవరి 9న మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కేసు విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. ఈ స్టేను సవాలు చేస్తూ నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీని విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. జనవరి 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని నేడు సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది.

------

# 'ఉస్తాద్ భగత్ సింగ్' డబ్బింగ్ షురూ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా డబ్బింగ్ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్ , హరీష్ శంకర్ దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా హరీష్ శంకర్ రాసిన పవర్‌ఫుల్ డైలాగులకు పవన్ తనదైన శైలిలో గొంతును అందించబోతుండటం హైలైట్‌గా మారనుంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు టాక్ నడుస్తుంది. వాస్తవానికి ఆ తేదీన విడుదల కావాల్సిన రామ్ చరణ్ 'పెద్ది' చిత్రం వాయిదా పడటంతో, ఆ స్థానాన్ని 'ఉస్తాద్ భగత్ సింగ్' భర్తీ చేయనున్నట్లు సమాచారం. శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఈసారి పర్ఫార్మెన్స్ బద్ధలైపోద్ది' అంటూ ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను చెప్పకనే చెప్పగా, ఇప్పుడు డబ్బింగ్ పనులు మొదలవ్వడం సినిమా విడుదలకు అడుగులు వేగంగా పడుతున్నాయనే సంకేతాలను ఇస్తోంది.

## కొంటెగా కవ్విస్తున్న మీనాక్షి..




కాస్త గ్యాప్ దొరికితే చాలు సోషల్ మీడియాలో దూరిపోయే సెలబ్రిటీలు ఈమధ్య మరింత ఎక్కువైపోయారు. అందులో భాగంగానే సినిమాలకు సంబంధించిన ప్రమోషన్స్ తో పాటు తమ ఉనికిని చాటుకోవడానికి ఇలా అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరికొంతమంది లంగా ఓణీలలో.. చీరకట్టులో సాంప్రదాయంగా కనిపిస్తూ అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా సంక్రాంతి హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి కొంటెగా కవ్విస్తూ కొన్ని ఫోటోలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంది.
ఎల్లో, మెరూన్ రెడ్ కాంబినేషన్లో ఉన్న లంగావోణీ ధరించిన ఈమె.. తన అందాలతో అభిమానులను మెస్మరైజ్ చేసింది. కొంటెగా ఫోటోలకు ఫోజులు ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.." కొంచెం నాటీ..కొంచెం స్వీట్" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం మీనాక్షి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈమె అందాన్ని చూసి అభిమానులు ముగ్ధులు అవుతున్నారు. అంతేకాదు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ అద్భుతం అంటూ కొంతమంది కామెంట్లు చేస్తుండగా.. మరికొంతమంది నెటిజన్స్ మీనాక్షి అందానికి ఎంతటి వారైనా ఫిదా అవ్వాల్సిందే అంటూ కామెంట్ పెడుతున్నారు. ఇంకొంతమంది మీనాక్షి మన ఇంటి అమ్మాయి అంటూ ఎవరికి వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం.
మీనాక్షి మోడల్ గా తన కెరీర్ను ఆరంభించింది. 2018 లో మిస్ ఇండియాగా, మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ ఫస్ట్ రన్నరప్ నిలిచి అందరిని ఆశ్చర్యపరిచింది. 2021లో సుశాంత్ హీరోగా వచ్చిన ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాలో హీరోయిన్గా నటించి తెలుగు తెరకు పరిచయమైంది . ఇకపోతే ఈ సినిమా సమయంలోనే సుశాంత్ తో మంచి స్నేహం ఏర్పడింది. ఆ స్నేహం కాస్త అప్పుడప్పుడు కలిసి కనిపించే రేంజ్ కి వెళ్ళింది

## 20 ఏళ్లు పూర్తి చేసుకున్న హ్యాపీ



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మూవీ కెరీర్‌లో క్లాసిక్ హిట్‌గా నిలిచిన చిత్రాలలో 'హ్యాపీ' ఒకటి. కరుణాకరన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2006లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ చిత్రం నేటితో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్‌ను షేర్ చేశారు. 2006 జనవరి 27న విడుదలైన ఈ సినిమా రెండు దశాబ్దాల కాలాన్ని పూర్తి చేసుకున్న వేళ, తన జర్నీలో ఇది అత్యంత ఆనందాన్ని ఇచ్చిన చిత్రమని బన్నీ గుర్తుచేసుకున్నాడు. అద్భుతమైన విజన్‌తో ఈ కథను తెరకెక్కించిన దర్శకుడు ఎ. కరుణాకరన్‌కు, తన సహ నటి జెనీలియాకు, విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి ప్రాణం పోసిన యువన్ శంకర్ రాజా సంగీతాన్ని, సాంకేతిక నిపుణుల కృషిని ప్రశంసిస్తూనే, తన తండ్రి అల్లు అరవింద్ మరియు గీతా ఆర్ట్స్ సంస్థ అందించిన మద్దతును ఆయన కొనియాడారు. మలయాళంలో కూడా ఘనవిజయం సాధించి అక్కడ బన్నీకి బలమైన ఫ్యాన్ బేస్‌ను సంపాదించి పెట్టిన ఈ సినిమా జ్ఞాపకాలను

## ఇది ఫ్లెక్సీ కాదు... కొత్త సినిమా ప్రకటన!




ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర వినూత్న ఆలోచనలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేయడం ఆసక్తికరంగా మారింది. సాధారణ ఫ్లెక్సీలా కాకుండా, సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందించిన ఈ ప్రకటన సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల 'షో టైమ్ – సినిమా తీద్దాం రండి' పేరుతో మూవీ మేకింగ్ రియాలిటీ షోను ప్రకటించిన అనిల్ సుంకర, ప్రతిభావంతులైన కొత్తవారికి అవకాశాలు కల్పించాలనే తన ఆశయాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఏటీవీ ఒరిజినల్స్ బ్యానర్‌పై కొత్త నటీనటులతో రూపొందించే చిత్రానికి 'ఎయిర్‌ఫోర్స్ బెజవాడ బ్యాచ్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేశారు.విజయవాడలోని ఓ ప్రముఖ కూడలి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యానర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మట్టివాసనతో, వినోదాత్మక సందేశంతో రూపొందించిన ఈ ప్రకటన ప్రత్యేకంగా నిలుస్తోంది. 'అమెరికాకి వెళ్లి మా బెజవాడ బ్యాచ్‌ని ఖాళీగా తిరక్కండిరా, ఏదో ఒక పని చేసుకోమని సలహాలు ఇచ్చేంత స్థాయికి ఎదిగిన మా అర్జున్‌కు స్వదేశాగమన శుభాకాంక్షలు' అనే సంభాషణ సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.విజయవాడ నేపథ్యంలో సాగే ఈ చిత్రం, నిరుద్యోగులైన నలుగురు యువకుల జీవితాల్లో చోటు చేసుకునే సంఘటనల ఆధారంగా రూపొందుతోంది. వారు తమ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎదురయ్యే కష్టాలు, ప్రతికూల పరిస్థితులను ఎలా అధిగమించారు? చివరికి ఎలా విజయం సాధించారు? అనేదే ఈ చిత్ర కథాంశం.



## రణబాలిలో ఎఐ ఉపయోగించలేదు

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రాబోతున్న 'రణబాలి' టైటిల్ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ వీడియోలోని అద్భుతమైన విజువల్స్ చూసి, ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రూపొందించినదని పలు జర్నలిస్ట్‌లతో పాటు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఈ వార్తలపై దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ స్పందిస్తూ.. 'రణబాలి' గ్లింప్స్‌లో ఎక్కడా ఎఐ వాడలేదని స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఇందులోని ప్రతి ఫ్రేమ్‌ను సాంకేతిక బృందం ఎంతో కష్టపడి సంప్రదాయ పద్ధతుల్లోనే డిజైన్ చేసిందని, కేవలం ఈ చిన్న వీడియో కోసమే తమ టీమ్ కొన్ని నెలల పాటు శ్రమించిందని ఆయన వెల్లడించారు. 'టాక్సీవాలా' తర్వాత రాహుల్ దర్శకత్వంలో వస్తున్న ఈ పీరియడ్ డ్రామా 1854 –1878 మధ్య బ్రిటిష్ పాలన కాలం నాటి వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందుతోంది. రష్మిక మందన్న 'జయమ్మ' పాత్రలో నటిస్తుండగా, అజయ్-అతుల్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. విజయ్ దేవరకొండను ఒక వీరుడిలా చూపిస్తూ భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026న విడుదల కానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613